అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్గిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 189 | 07-10-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00



# కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

ఢిల్లీ,

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులతో మోదీ చర్చించారు. ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో పరిశోధనకు ×ూూా రవాణా రంగాల అనుసంధానానికి జాతీయ మాస్టర్ ప్లాన్ రూపొందించిది.రైల్వేలు, రోడ్లు, పోర్టులు, ఏవియేషన్‌కు ప్రణాళికలను సిద్ధం చేసింది. భారీ మౌలిక ప్రాజెక్టుల పర్యవేక్షణకు ×ూూా ఏర్పాటు చేసింది. రూ.10 వేల కోట్లతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి నిధి ఏర్పాటుకు కేబినెట్ ఆమో దించింది. రూ.10 వేల కోట్లతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి నిధిని ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి మండలి నిర్ణయించింది.



మోదీపై ట్రంప్‌నకు చాలా మంచి

## అభిప్రాయం: ఆస్ట్రేలియా మాజీ ప్రధాని

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం ఉందని ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రడ్ పేర్కొన్నారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం వంటి కీలక సాంకేతిక రంగాల్లో భారత్-అమెరికా ముందుకు సాగుతున్న సమయంలో కెవిన్ రడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సుంకాలు, మార్కెట్ ప్రవేశంపై చర్చలు కఠినంగా ఉన్నప్పటికీ, అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య చర్చలలో భారతదేశం సాపేక్షంగా బలమైన స్థితిలో ఉందని రడ్ అన్నారు.

2



తీవ్ర విషాదం.. తల పైనుంచి ట్రాక్టర్

## దూసుకెళ్లి యువ క్రీడాకారిణి మృతి..

పంజాబ్‌లోని లూధియానాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్కూటీ పైనుంచి ప్రమాదవశాత్తూ కిందపడిన ఓ 14 ఏళ్ల హ్యాండ్‌బాల్ క్రీడాకారిణి ప్రాణాలు కోల్పోయింది. ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్.. బాలిక తల పైనుంచి దూసుకెళ్లడంతో ఆమె మృతిచెందింది. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు.. బాలికను 9వ తరగతి విద్యార్థిని అన్షికగా గుర్తించారు. సోమవారం సాయంత్రం ఆ క్రీడాకారిణి మరో ఇద్దరు బాలురతో కలిసి స్కూటీపై హ్యాండ్‌బాల్ ప్రాక్టీస్ కోసం పాఠశాలకు వెళ్తుం డగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబం ధిం చిన సీసీటీవీ దృశ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

2



2

కెప్టెన్ స్మిత్ మచ్చార్ తలకు

## గాయం.. ఎమర్జెన్సీ సర్జరీ

సిరిసిల్లకు మంత్రి పదవి

## కొత్తదా?.. రేవంత్‌పై కవిత తీవ్ర విమర్శలు



సిరిసిల్లకు మంత్రి పదవి కొత్తేమీ కాదని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల.. సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. గత పదేళ్లుగా ఇక్కడ మంత్రి ఉన్నారని అన్నారు. ఇప్పుడు మంత్రి పదవి ఇస్తామని చెప్పి మరోసారి ప్రజలను నమ్మించి ఓట్లు అడగడం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. సిరిసిల్లకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి స్వయంగా నిధులు కేటాయించే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి రాజకీయాలు తప్ప మరే అంశంపై దృష్టి లేదని కవిత విమర్శించారు.



2

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.. ఎంపీ చామల



2

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి బెయిల్ మంజూరు

మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదు..

2

## ఆదాయం పెరుగుతోంది: మంత్రి జూపల్లి



మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదని.. ఆదాయం పెరుగుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కేసీఆర్ హయాంలో మద్యం విక్రయాల ద్వారా రూ.10 వేల నుంచి రూ.36 వేల కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి, నల్లగొండ జిల్లా

గర్భస్థ పూర్వ మరియు గర్భస్థ పిండ నిర్ధారణ నేరం
లింగ నిర్ధారణ నిషేధం చట్టం (PC&PNDT Act) 1994 మరియు 1996



SAVE GIRL - SAVE NATION

భ్రూణ హత్యలు ఆపేద్దాం



ఆడ శిశువును కాపాడుదాం - సృష్టిని రక్షిద్దాం

बेटी बचाओ
save the girl child

★ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం.
★ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేసిన వారికి, ప్రోత్సహించిన వారికి రూ. 10,000/- జరిమానాతో పాటుగా 3 సం॥ రాల జైలు శిక్ష విధించబడుతుంది.
★ గర్భస్థ పిండ పరీక్షలు చేయు సంచార అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు నిషేధించబడినవి. అట్టి వాహన వివరాలు గాని చట్టం ఉల్లంఘన వివరాలు తెలిపినచో 104 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయగలరు.
★ ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి.

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ
జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ విపక్షాల నిరసనలు

## మోదీపై ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం: ఆస్ట్రేలియా మాజీ ప్రధాని

**ఇంటర్నెట్ డెస్క్:**

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు చాలా మంచి అభిప్రాయం ఉందని ఆస్ట్రేలియా మాజీ ప్రధాని కెవిన్ రడ్ పేర్కొన్నారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం వంటి కీలక సాంకేతిక రంగాల్లో భారత్–అమెరికా ముందుకు సాగుతున్న సమయంలో కెవిన్ రడ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సుంకాలు, మార్కెట్ ప్రవేశంపై చర్చలు కఠినంగా ఉన్నప్పటికీ, అమెరికాతో కొనసాగుతున్న వాణిజ్య చర్చలలో భారతదేశం సాపేక్షంగా బలమైన స్థితిలో ఉందని రడ్ అన్నారు. ఇటీవల అమెరికాలో ఆస్ట్రేలియా రాయబారిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న రడ్.. భారత్, ట్రంప్ ప్రభుత్వం మధ్య చర్చలు చురుకుగా కొనసాగుతున్నాయని, అంతిమ ఫలితం ఇద్దరు నాయకుల మధ్య రాజకీయ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు.ట్రంప్‌నకు భారత్ పట్ల ఉన్న సానుకూల దృక్పథం కారణంగా, అనేక ఇతర దేశాలతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉందని రడ్ పేర్కొన్నారు . అలాగే రష్యా–ఉక్రెయిన్ ఘర్షణలో ప్రాణనష్టం తీవ్ర స్థాయికి చేరుకుందని, దౌత్య పరిష్కారానికి దోహదపడేందుకు భారతదేశం చేస్తున్న ప్రయత్నాలను తాను స్వాగతిస్తున్నానని రడ్ పేర్కొన్నారు. అలాగే జైశంకర్‌ను ప్రపంచవ్యాప్తంగా మంచి సంబంధాలున్న విదేశాంగ మంత్రిగా అభివర్ణించారు.

## తీవ్ర విషాదం.. తల పైనుంచి ట్రాక్టర్ దూసుకెళ్లి యువ క్రీడాకారిణి మృతి..

**లూధియానా:**

పంజాబ్‌లోని లూధియానాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్కూటీ పైనుంచి ప్రమాదవశాత్తూ కిందపడిన ఓ 14 ఏళ్ల హ్యాండ్‌బాల్ క్రీడాకారిణి ప్రాణాలు కోల్పోయింది. ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్.. బాలిక తల పైనుంచి దూసుకెళ్లడంతో ఆమె మృతిచెందింది. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు.. బాలికను 9వ తరగతి విద్యార్థిని అన్షికగా గుర్తించారు. సోమవారం సాయంత్రం ఆ క్రీడాకారిణి మరో ఇద్దరు బాలురతో కలిసి స్కూటీపై హ్యాండ్‌బాల్ ప్రాక్టీస్ కోసం పాఠశాలకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.సీసీటీవీ దృశ్యాల ప్రకారం.. అన్షిక ప్రయాణిస్తున్న స్కూటీ 20 టన్నుల ఇటుకల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేసింది. అదే సమయంలో ఎదురుగా మరో ద్విచక్ర వాహనం రావడంతో స్కూటీపై ఉన్న వారు ఒక్కసారిగా బ్రేకులు వేశారు. దీంతో అదుపుతప్పి ముగ్గురూ రోడ్డుపై పడిపోయారు. వెనుక కూర్చున్న అన్షిక పడిన సమయంలో ఆమె తల పైనుంచి ట్రాక్టర్ టైర్ వెళ్లింది. దీంతో తీవ్రంగా గాయపడిన బాలికను వెంటనే లూధియానాలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అయితే తలకు తీవ్రగాయాలు కావడంతో చికిత్సపొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.

### రాష్ట్రస్థాయి పోటీకి వెళ్లాల్సి ఉండగా..

అన్షిక మంచి హ్యాండ్‌బాల్ క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. మంగళవారం బఠిండాకు వెళ్లి రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో తన జట్టు తరఫున పాల్గొనాల్సి ఉంది. ఇంతలోనే జరిగిన ఈ ప్రమాదం ఆమె కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకుని ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులు, ట్రాక్టర్‌లో ఉన్న లోడ్ తదితర అంశాలపై పోలీసులు విచారణ చేస్తున్నారు. కాగా, రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనాల్సిన ఓ యువ క్రీడాకారిణి ఇలా అకాల మరణం చెందడం లూధియానాలో తీవ్ర విషాదాన్ని నింపింది.

## కెప్టెన్ స్మిత్ మచ్చార్ తలకు గాయం.. ఎమర్జెన్సీ సర్జరీ

**ఇంటర్‌నెట్ డెస్క్:**

ఒమనీ కోపైలట్ హమామ్ అల్ హమ్మామీ చేతిలో తీవ్రంగా గాయపడి విమానం కూలకుండా కాపాడిన ఫ్లైదుబాయ్ విమానం హీరో, భారతీయ పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్ పుర్రెకు ఫ్రాక్చర్ ఏర్పడిందని డాక్టర్లు తెలిపారు. గత కొద్ది రోజులుగా యూఏఈలోని అబుదాబిలో ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. గత నెల 30న ఫ్లైదుబాయ్ విమానం దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తుండగా కోపైలట్ హమ్మామీ.. కాక్‌పిట్‌లోని గొడ్డలి తీసుకుని మచ్చార్‌పై విచక్షణారహితంగా దాడి చేసిన విషయం తెలిసిందే.తీవ్రంగా గాయపడినా.. మచ్చార్ అలాగే హమ్మామ్‌ను ప్రతిఘటించి 174 మందిని కాపాడారు. విమానం సౌదీ అరేబియాలోని తబుక్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండ్ అయ్యాక మచ్చార్‌ను వెంటనే ప్రిన్స్ సుల్తాన్ బిన్ అబ్దుల్ అజీజ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయన పుర్రెను రీకన్‌స్ట్రక్ట్ చేశారు. ఆయన పుర్రెలో ఫ్రాక్చర్ ఏర్పడినట్లు గుర్తించారు. మెరుగైన చికిత్స కోసం తర్వాత ఆయనను యూఏఈలోని అబుధాబిలో మిలిటరీ ఆసుపత్రికి తరలించారు. ఆయన పుర్రెకు అయిన గాయాన్ని 'డిప్రెస్డ్ స్కల్ ఫ్రాక్చర్' గా వ్యవహరిస్తామని డాక్టర్లు తెలిపారు.ఇలాంటి స్థితిలో పుర్రె విరిగి, అందులోని ఎముక ముక్క మెదడు వైపు వెళుతుందన్నారు. ఇది సీరియస్ గాయమని, ఈ స్థితిలో ఎముక ముక్క మెదడుపై ఒత్తిడి కలిగించడం లేదా గాయపరచడం వంటివి చేసే ప్రమాదం ఉందని డాక్టర్లు వివరించారు. ఈ టైంలో పేషెంట్‌కు అత్యవసర మెడికల్ కేర్ లేదా సర్జరీ అవసరమన్నారు. అయితే, మచ్చార్ వేగంగానే కోలుకుంటున్నారని, చికిత్సకు బాగా స్పందిస్తున్నారని వెల్లడించారు. కాగా.. మచ్చార్‌ను కలిసేందుకు అధికారులు ఆయన కుటుంబ సభ్యులను అనుమతించారు. దీంతో వారు మచ్చార్‌ను కలిసి మాట్లాడారు.

## సిరిసిల్లకు మంత్రి పదవి కొత్తదా?.. రేవంత్‌పై కవిత తీవ్ర విమర్శలు

**రాజన్న సిరిసిల్ల,**

సిరిసిల్లకు మంత్రి పదవి కొత్తేమీ కాదని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల.. సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. గత పదేళ్లుగా ఇక్కడ మంత్రి ఉన్నారని అన్నారు. ఇప్పుడు మంత్రి పదవి ఇస్తామని చెప్పి మరోసారి ప్రజలను నమ్మించి ఓట్లు అడగడం ఎందుకని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. సిరిసిల్లకు నిధులు ఎందుకు కేటాయించడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి స్వయంగా నిధులు కేటాయించే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి రాజకీయాలు తప్ప మరే అంశంపై దృష్టి లేదని కవిత విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సిరిసిల్ల.. వేములవాడ ప్రాంతాల్లో ఒక్క ఎకరాకు కూడా నీరు రాలేదని ఆమె ఆరోపించారు.వేములవాడ ఆలయ అభివృద్ధిపై కూడా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఆలయ అభివృద్ధిని కాంక్రీట్ నిర్మాణాలతో కాకుండా కృష్ణా శిలతో చేపట్టాలని సూచించారు. ఆలయానికి ఉన్న చారిత్రక.. ఆధ్యాత్మిక ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. నేరెళ్ల ఇసుక బాధితులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల అభివృద్ధి, సాగునీటి సమస్యలు, నేరెళ్ల బాధితుల అంశాలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కవిత కోరారు.

### బారికేడ్ ఎక్కి రాహుల్ గాంధీ నిరసన.. సీఈసీ రాజీనామాకు డిమాండ్

### జాతీయ జెండాని ఊపుతూ రాహుల్ గాంధీ నిరసన

### ఆ తరువాత వారిని పోలీసు వాహనంలోకి తరలించారు

### కానీ వారు వాహనం నుంచి దిగి మళ్లీ నిరసన

### నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మరో ర్యాలీ





**ఇంటర్నెట్ డెస్క్:**

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ విపక్షాలు ప్రారంభించిన నిరసనలు నేడు పతాకస్థాయికి చేరుకున్నాయి. ఈసీ ప్రధాన కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు భారీ నిరసనకు తెరతీశారు. విపక్ష ఎంపీలను అడ్డుకునేందుకు పోలీసులు ఈసీ కార్యాలయం ఎదుట బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈసీ కార్యాలయానికి (నిర్వచన్ సదన్) కొద్ది దూరంలో రాహుల్ గాంధీ ఓ బారికేడ్ ఎక్కి నిరసనకు తెలిపారు. జాతీయ జెండాని ఊపుతూ రాహుల్ గాంధీ నిరసన తెలుపుతుండగా అక్కడే ఉన్న ఇతర నిరసనకారులు ఆయనకు మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ నేతల నిరసన తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో పోలీసులు రాహుల్ గాంధీ, మరో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత వారిని పోలీసు వాహనంలోకి తరలించారు. కానీ వారు వాహనం నుంచి దిగి మళ్లీ నిరసనకు తెరతీశారు. అక్కడే బైఠాయించి నిరసనను కొనసాగిస్తున్నారు.



పార్లమెంటు భవనం నుంచి ఈసీ ప్రధాన కార్యాలయం నిర్వచన్ సదన్ వరకూ నేడు ప్రతిపక్ష ఎంపీలు మార్చి తలపెట్టిన విషయం తెలిసిందే. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్న బ్యానర్లు ప్రదర్శిస్తూ మార్చి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎంకే, ఆప్ మాత్రం దూరంగానే ఉండిపోయాయి. శీతాకాల పార్లమెంటు సమావేశాల వరకూ తమ నిరసనను కొనసాగించేందుకు ప్రతిపక్ష పార్టీలు సిద్ధమైనట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా కార్యాచరణను సిద్ధం చేసుకునేందుకు కాంగ్రెస్ సోమవారం ఓ సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా ఈసీని చీటింగ్ కమిషన్ అంటూ విమర్శించడం ప్రారంభించింది. అక్టోబర్ 10 –20 తేదీల మధ్య సేవ్ ఓట్, సేవ్ డెమోక్రసీ కార్యక్రమాన్ని కూడా కాంగ్రెస్ ప్లాన్ చేసింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా మండలస్థాయిలో బైక్, సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. ఆ తరువాత అక్టోబర్ 25 నుంచి నవంబర్ 25 వరకూ పలు చోట్ల ఈసీ తీరును ఎండగడుతూ బహిరంగ సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో మరో ర్యాలీని కూడా ప్లాన్ చేశారు. అదే నెలలో 25, 26 తేదీల్లో ఢిల్లీలోని వేర్వేరు ప్రాంతాల నుంచి ఆరు ర్యాలీలు కూడా నిర్వహించనున్నారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి.. ఎంపీ చామల

**ఢిల్లీ,**

ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, 'సర్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు(మంగళవారం) ఏబీఎన్–ఆంధ్రజ్యోతి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ పేరుతో అనేక రాష్ట్రాలలో లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. పార్లమెంట్ మకర ద్వారా నుంచి కేంద్ర ఎన్నికల సంఘం వరకు ర్యాలీగా వెళ్తామని.. ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి పత్రాన్ని అందజేస్తామని చెప్పారు.కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి మంత్రి అమిత్ షా తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఇద్దరూ కూడా ఖూనీ చేసే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. పార్లమెంట్ నుంచి ఈసీ వరకు వెళ్లకుండా ఎంపీల హక్కులను కాలరాస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు.కాగా.. కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఎంపీలంతా ఆందోళన చేయనున్నారు. ఇప్పటికే పార్లమెంట్ మకరద్వారానికి ఇండియా కూటమి ఎం పీలు చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా ఎన్నికల సంఘం కార్యాలయంవైపు పాదయాత్రగా వెళ్లాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

## మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదు.. ఆదాయం పెరుగుతోంది: మంత్రి జూపల్లి

**హైదరాబాద్,**

మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదని.. ఆదాయం పెరుగుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ హయాంలో మద్యం విక్రయాల ద్వారా రూ.10 వేల నుంచి రూ.36 వేల కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.ఆ పదేళ్లలో మద్యం విక్రయాల ద్వారా 265 శాతం ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మద్యం విక్రయాల ద్వారా రూ.40 వేల కోట్లు ఆదాయం వస్తుందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4 వేల కోట్ల ఆదాయం మాత్రమే పెరిగిందని గణాంకాలతో సహా ఆయన వివరించారు.ఇక క్యూర్ అర్బన్ పరిధిలో 40 ఎక్స్‌ట్రా బార్లు వచ్చాయని చెప్పారు. అయితే బార్ షాపుల వాళ్లకు కూడా కాంపిటీషన్ ఉంటుందన్నారు. మిగతా రాష్ట్రాల్లో వలే తెలంగాణలో కూడా ఈ కాంపిటేషన్ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

లిక్కర్ ఉత్పత్తికి నీటి కొరత రాదు

ప్రివిలేజ్ ఫీజు వల్ల బార్‌లకు ఎలాంటి నష్టం లేదని.. కానీ తాగేవారిపై కొంత భారం పడుతుందని మంత్రి జూపల్లి అన్నారు. లిక్కర్ ఉత్పత్తికి నీటి కొరత రాదని స్పష్టం చేశారు. కృష్ణా వాటర్, డిండిపై సీఎం రేవంత్ రెడ్డితో సోమవారం సమీక్ష జరిగిందని గుర్తు చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఆయకట్టు పెంచుతూ పోయారని.. దానికి తగినట్లుగా వాటర్ సోర్స్ పెంచలేదని అన్నారు. ఏదుల రిజర్వాయర్ నుంచి కాకుండా శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి తీసుకుంటే తెలంగాణకు ఉపయోగం ఉంటుందని సీఎం రేవంత్‌కు వివరించామని తెలిపారు. ఏదుల నుంచి నీరు తీసుకోవడం వల్ల ఎదురయ్యే ఇబ్బందుల గురించి చెప్పామన్నారు.అలాగే నల్లగొండకు శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అచ్చంపేట మీదుగా నీరు ఇవ్వాలని కోరామని చెప్పారు. ఏదుల రిజర్వాయర్ నుంచి డిండికి వాటర్ విషయంలో సమగ్ర విచారణ చేయాలని ఈ సంద్భంగా అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి గుర్తు చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో 854 అడుగుల కంటే తక్కువ నీరు ఉంటే.. ఆ జాలాలను ఏపీ తీసుకెళ్లడానికి వీల్లేదని అప్పట్లో తాను స్టే తీసుకొచ్చానని వివరించారు. కర్ణాటక నుంచి వారం రోజులు తెలంగాణకు వాటర్ వచ్చాయని పేర్కొన్నారు. ఇంగ్లాండ్, లండన్‌లో కార్ వాషింగ్ చేయవద్దంటూ రూల్ పెట్టారని గుర్తు చేశారు. శ్రీశైలం నీటిని సాధ్యమైనంత మేరకు వాడుకుంటామని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్,**

ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డికి ఉప్పరపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. లైంగిక వేధింపుల కేసులో అతడిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. 67 రోజులపాటు జైల్లో ఉదయ్ కృష్ణారెడ్డి ఉన్నారు. న్యాయస్థానం ఈ రోజు (మంగళవారం) అతడికి బెయిల్ మంజూరు చేయడంతో విడుదలయ్యారు.రూ.25 వేల చొప్పున రెండు పూచీకత్తులతో బెయిల్ మంజూరు చేసింది. ప్రతి ఆదివారం పోలీసుల ఎదుట హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. జాతీయ పోలీసు అకాడమీలో వేధింపులకు పాల్పడ్డారని మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా జులై 18వ తేదీన అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.అనంతరం ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్ట్ చేసి ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు విచారణ తర్వాత న్యాయస్థానం అతడికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. అప్పటినుంచి ఉదయ్ కృష్ణారెడ్డి చర్లపల్లి జైల్లోనే రిమాండ్ ఖైదీగా ఉంటున్నారు. ఈరోజు న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో అతను విడుదలయ్యారు.

## మహబూబ్?నగర్? టూ రాయచూర్ 4 లైన్ల రోడ్డు సిద్ధం

### హైదరాబాద్ – పనాజీ కారిడార్‌లో కీలక అడుగు

**హైదారాబాద్,**

మహబూబ్‌నగర్ టూ రాయచూర్ మార్గం నాలుగు లేన్ల రహదారిగా విస్తరించనుంది. దీనివల్ల ప్రయాణికులు మహబూబ్‌నగర్ నుంచి రాయచూర్‌కు కేవలం ఒక గంటలోపే తమ గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతారు. ఈ మార్గం హైదరాబాద్ – గోవా (పనాజీ) సెక్షన్ పరిధిలో మహబూబ్?నగర్? టూ రాయచూర్? (ఎన్?హెచ్?–167) ఒక కీలకమైన మార్గం. మొదట్లో ఇది సింగిల్ లేన్ రోడ్డుగా ఉండేది. కానీ 2012లో దీనికి జాతీయ రహదారి హోదా లభించింది. అప్పుడు కేంద్రం దీనిని 100 అడుగుల వెడల్పుతో రెండు లేన్ల రహదారిగా విస్తరించడానికి నిధులు మంజూరు చేసింది. 2013 నుంచి 2015 మధ్య ఆ విస్తరణ పనులు జరిగాయి.గోవాకు వెళ్లడానికి మూడు ప్రధాన మార్గాలు ఉన్నప్పటికీ, పర్యాటకులు ఎక్కువగా హైదరాబాద్–మహబూబ్‌నగర్–రాయచూర్ మార్గాన్నే ఎంచుకుంటారు. గోకర్ణ, మురుడేశ్వర్, హుబ్లీ, విజయపుర వంటి ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ప్రయాణికులు ఇదే మార్గాన్ని ఉపయోగిస్తారు. పెరుగుతున్న వాహనాల రద్దీ, ప్రమాదాల దృష్ట్యా, కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది నాలుగు లేన్ల విస్తరణ ప్రాజెక్ట్ కోసం రూ.2,500 కోట్లు విడుదల చేసింది. రూ.2,278.38 కోట్ల విలువైన టెండర్ ఖరారై, ఒక సంస్థకు కాంట్రాక్ట్ అప్పగించింది. ప్రస్తుతం ఈ రహదారిని అత్యాధునిక పద్ధతులతో మొత్తం 200 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో తమ వ్యవసాయ భూములు, ఇళ్లను కోల్పోయిన 850 మంది నిర్వాసితులకు రూ.123 కోట్ల పరిహారం చెల్లించారు. మహబూబ్‌నగర్‌లో 80.01 కిలోమీటర్ల పొడవైన రహదారిని నిర్మిస్తున్నారు. ఇది పాలమూరు యూనివర్సిటీ (పీయూ) నుంచి ప్రారంభమై మన్యంకొండ, దేవరకద్ర, మరికల్, జక్లేర్, మక్తల్, మగనూరు మీదుగా గూడెబల్లూరు వరకు విస్తరించి ఉంటుంది. ప్రతి 20 మీ.లకు ఒకచోట ఇప్పుడున్న రెండు వరుసల రోడ్డుకు మధ్యలో పీసీఎల్ (ప్రపోజ్డ్? సెంటర్? లైన్?) మార్క్? వేస్తూ ఇరువైపులా ముళ్లచెట్లు, పొదలను తొలగిస్తున్నారు. బాగ్?మార్?సాబ్ మలుపు నుంచి దేవరకద్ర వరకు, దేవరకద్ర నుంచి మరికల్ వరకు ఉన్న మార్గాల్లో దాదాపు నిర్మాణ పనులు చాలా వరకు పూర్తయ్యాయి. మరికల్ నుంచి మగనూర్ మధ్య పలుచోట్ల మట్టి తవ్వకం, కంకర పరిచే పనులు ప్రారంభమయ్యాయి. 2027 చివరి నాటికి ఈ రహదారిని వినియోగంలోకి తీసుకురావడానికి ప్రణాళిక రూపొందించారు.

# జానపద కళలను పరిరక్షించాలి



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయమిత్ర సాహితీ సాంస్కృతిక వేదిక, తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం "జానపద విజ్ఞానం--జానపద కళలు" అంశంపై విస్తృతోపన్యాసం నిర్వహించారు. కార్యక్రమానికి జయమిత్ర సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు జి.చెన్నకేశవరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తగా సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం ఫైన్ ఆర్ట్స్ మాజీ డీన్, ప్రముఖ జానపద పరిశోధకులు ప్రొఫెసర్ చిగిచెర్ల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం జానపద కళలు, విజ్ఞానంలో ప్రతిబింబిస్తాయని అన్నారు. ఆధునిక కాలంలో జానపద కళారూపాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. చెక్కభజనలు, చిరుతలు, కోలాటం వంటి జానపద కళలను ప్రదర్శిస్తూ విద్యార్థులను ఆకట్టుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాష రచించిన "షా కవిత్వం" పుస్తకాన్ని ఆచార్య చెన్నకేశవరెడ్డి ఆవిష్కరించారు. పుస్తకంలోని కవితలు సమకాలీన సమాజ పరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయని కవి ఇక్బాల్ అహ్మద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే.చంద్రమోహన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ.రాధిక, తెలుగు విభాగాధిపతి ఎం.హెచ్.నాగభూషణం, అధ్యాపకులు, జయమిత్ర వేదిక ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలపై కలెక్టర్‌కు వినతిపత్రం



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

గద్వాల పట్టణంలోని 37వ వార్డు దౌదర్పల్లి దర్గా సమీపంలో ప్రభుత్వం కేటాయించిన ప్లాట్‌లకు సంబంధించిన అంశంపై వార్డు ప్రజల తరఫున నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్లాట్‌లకు సంబంధించిన విషయంలో లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించగా, కేసును పరిశీలించిన కోర్టు లబ్ధిదారులకు 2బీహెచ్‌కే ఇల్లు లేదా 80 చదరపు గజాల స్థలం కల్పించే అంశంపై ఆదేశాలు జారీ చేసినట్లు నాయకులు తెలిపారు. సంబంధిత ప్లాట్ పట్టాలను పరిశీలించి, కోర్టు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని సూచించినట్లు పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు ప్రతిని జిల్లా కలెక్టర్‌కు అందజేసి, ఆదేశాల ప్రకారం లబ్ధిదారుల అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను అధికారులు పరిశీలించి పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కౌన్సిలర్ గంగాళం మంజులరాణి, మాజీ కౌన్సిలర్ భీంసేన్‌రావు, నాయకులు చిత్తారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా మాతా  చల్లంగా చూడు....

**- తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి....**

**- పాడి,  పంటలు చల్లంగా చూడాలి...**

**- పాలట జయశ్రీ దుర్గ ప్రసాద్ గౌడ్....**



**కొల్చారం, అక్టోబర్ 06(అక్షర కలం)**

ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని పాలట జయశ్రీ దుర్గ ప్రసాద్ గౌడ్ దంపతులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5 వ వార్షికోత్సవము ఆనంతరం  మొదటి  మంగళవారం నాడు కొల్చారం గ్రామానికి చెందిన పాలట జయశ్రీ దుర్గ ప్రసాద్ గౌడ్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజగౌడ్, రామకృష్ణ గౌడ్,అశోక్ గౌడ్, రామాగౌడ్,కృష్ణ గౌడ్ (కిట్టు) చౌరిగారి చిన్న రాములు,ఆర్కేల నాగరాజు , సంజీవ్ రావు,రాజి రెడ్డి,సుధాకర్ గౌడ్,పాంద్ర శ్రీనివాస్, సుదర్శన్,పాపగౌడ్,శివ కుమార్ గౌడ్, నారాయణగౌడ్,సత్యనారాయణ,కుమ్మరి నాగరాజు, మ్యాదరి సత్యనారాయణ, రవీందర్  పాల్గొన్నారు.


# హైకోర్టు ఆదేశాలపై కలెక్టర్‌కు వినతిపత్రం

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

గద్వాల పట్టణంలోని 37వ వార్డు దౌదర్పల్లి దర్గా సమీపంలో ప్రభుత్వం కేటాయించిన ప్లాట్‌లకు సంబంధించిన అంశంపై వార్డు ప్రజల తరఫున నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్లాట్‌లకు సంబంధించిన విషయంలో లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించగా, కేసును పరిశీలించిన కోర్టు లబ్ధిదారులకు 2బీహెచ్‌కే ఇల్లు లేదా 80 చదరపు గజాల స్థలం కల్పించే అంశంపై ఆదేశాలు జారీ చేసినట్లు నాయకులు తెలిపారు. సంబంధిత ప్లాట్ పట్టాలను పరిశీలించి, కోర్టు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని సూచించినట్లు పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు ప్రతిని జిల్లా కలెక్టర్‌కు అందజేసి, ఆదేశాల ప్రకారం లబ్ధిదారుల అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను అధికారులు పరిశీలించి పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కౌన్సిలర్ గంగాళం మంజులరాణి, మాజీ కౌన్సిలర్ భీంసేన్‌రావు, నాయకులు చిత్తారి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఏసీబీ వలలో పంచాయతీ కార్యదర్శి మరియు కారోబర్ - రూ.15 వేలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ వైనం



**అక్షర కలం సిద్దిపేటఅక్టోబర్06:**

లంచగొండి అధికారులకు ఏసీబీ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామ పంచాయతీలో ఏసీబీ అధికారులు మెరుపుదాడులునిర్వహించారు.గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి మార్పు కోసం దరఖాస్తు చేసుకోగా, పంచాయతీ కార్యదర్శి అరుణ రూ.15 వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ తో ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో అధికారులు వల పన్నారు. బాధితుడి నుండి రూ.15 వేలు తీసుకుంటుండగా పంచాయతీ కార్యదర్శి అరుణ, కారోబార్ ఇద్దరినీ ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. టేబుల్ పై ఉన్న లంచం సొమ్ము, ఫినాఫ్తలిన్ పౌడర్ రాసిన నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటనా స్థలంలో ఏసీబీ అధికారులు పంచనామా నిర్వహిస్తున్నారు. అనంతరం నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం సిద్దిపేటఏసీబీకార్యాలయానికితరలించనున్నట్లు సమాచారం. ఈ దాడులతో జిల్లాలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో కలవరం మొదలైంది.

# బిక్షటన చేస్తున్న చిన్నారులకు అండగా నిలిచిన టౌన్ సి.ఐ. కరుణాకర్....



జగిత్యాల అక్టోబర్ 6 (అక్షర కలం) పట్టణంలో హృదయాలను కదిలించే మానవీయ ఘటన చోటుచేసుకుంది. ఎండలో తల్లిదండ్రులతో కలిసి బిక్షాటన చేస్తున్న ఇద్దరు చిన్నారులకు టౌన్ సీఐ కరుణాకర్ అండగా నిలిచారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ బందోబస్తు విధులకు వెళ్తున్న సమయంలో తహసీల్ చౌరస్తా వద్ద చిన్నారులు బిక్షాటన చేస్తుండగా సీఐ కంటపడ్డారు. వెంటనే స్పందించిన సీఐ కరుణాకర్.. చిన్నారులను తన వెంట తీసుకెళ్లి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. "చదువుకుంటారా.. చదివిస్తా" అని అడగగా చిన్నారులు అంగీకరించడంతో వారిని సురక్షితంగా తరలించారు. అనంతరం చిన్నారులకు స్నానం చేయించి కొత్త బట్టలు అందించి జిల్లా బాలల సంరక్షణ అధికారులకు అప్పగించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, వారి చదువుకు అవసరమైన సహకారం కూడా అందిస్తామని సీఐ కరుణాకర్ తెలిపారు. చేతుల్లో బిక్షాపాత్రలు పట్టాల్సిన చిన్నారుల చేతుల్లో ఇక పుస్తకాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని బాలల సంరక్షణ అధికారులు వెల్లడించారు. బిక్షాటనలో ఉన్న ఇద్దరు చిన్నారులకు విద్యాబాట చూపిస్తూ వారి భవిష్యత్తుకు భరోసాగా నిలిచిన జగిత్యాల పోలీసుల చర్యపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు....

# పోషకాహారంతోనే తల్లులు, చిన్నారుల ఆరోగ్యం

## ..రాయికల్‌లో ఘనంగా పోషణ మాసం వేడుకలు

రాయికల్ అక్టోబర్ 6(అక్షర కలం): రాయికల్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, ఆరు సంవత్సరాల్లోపు చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలు ప్రతిరోజూ ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, పండ్లు, పాలు, పాల పదార్థాలు, బెల్లం తదితర పోషకాహారం తీసుకోవాలని సూచించారు. వైద్యుల సూచన మేరకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను క్రమం తప్పకుండా వినియోగించాలని తెలిపారు. హిమోగ్లోబిన్ 11 గ్రాముల కంటే తక్కువగా ఉన్న గర్భిణీలను హైరిస్క్‌గా పరిగణించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు.
ప్రసవం అనంతరం శిశువుకు తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలని, వాటిలో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. పిల్లలకు అన్ని టీకాలు సకాలంలో వేయించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెల 1 నుంచి 5వ తేదీ వరకు పిల్లల ఎత్తు, బరువులను నమోదు చేయించుకోవాలని సూచించారు.
అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న గుడ్లు, బాలామృతం తదితర పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలకు అదనపు ఆహారం అందించాలని సూచించారు. తల్లిపాలను రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలని తల్లులకు అవగాహన కల్పించారు. 3o4o వయస్సు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు చేసి క్రమం తప్పకుండా పంపించాలని కోరారు.
అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలు, కథలు, సంభాషణల ద్వారా పిల్లల్లో సృజనాత్మకత, మంచి అలవాట్లు, పాఠశాల సంసిద్ధతను పెంపొందించేలా విద్యాబోధన జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కూడా నిర్వహించారు.



కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి, హెల్త్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు ఎలిగేటి రజిత, సుమలత, వనిత, రాధిక, సింధూరి, పుష్పలత, ఆయాలు, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా నాటికి రెండు పడకగదుల ఇండ్ల అప్పగింతకు చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06:**

జిల్లాలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయాలను ఈ దసరా నాటికి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి, మందమర్రి మున్సిపాలిటీల పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల గృహ సముదాయాలను గృహ నిర్మాణ శాఖ పిడి, డిఈ, ఎఈ లతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి గృహ సముదాయాలలో పెండింగ్ పనులు, త్రాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, దసరా నాటికి రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి, లబ్ధిదారులకు గృహాల అప్పగింతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దసరా నాటికి గృహ సముదాయాలను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, తహశీల్దార్, క్యాతన్‌పల్లిలో మున్సిపల్ కమిషనర్, డిప్యూటీ తహశీల్దార్, మందమర్రి మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆటో మీటర్ రేట్లు ఆమోదయోగ్యంగా లేవు:

## ఆజాద్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మాజీద్, ఉపాధ్యక్షులు ఉస్మాన్ బిన్ అవల్లి :

హైదరాబాద్ కరస్పాండెంట్ : ( అక్షర కలం, అక్టోబర్ 6,)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 ద్వారా అక్టోబర్ రెండున జారీ చేసిన ఆటో డ్రైవర్ మీటర్ రేట్లు ఆమోదయోగ్యంగా లేవని ఆజాద్ ఆటో డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ మాజీద్, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ ఉస్మాన్ బిన్ అవల్లి లు పేర్కొన్నారు. ఇదే అంశములపై మంగళవారం నాడు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆజాద్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మజీద్ మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాలుగా ఆటో డ్రైవర్లు తమ సమస్యలపై పోరాడుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి ఆటో యూనియన్ నాయకులతో, డ్రైవర్లతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానాలు చేసి ఇటీవలే అక్టోబర్ 2 నాడు ఆటో డ్రైవర్ల మీటర్లు పెంచిన జీవోను విడుదల చేశారు. ఆ విడుదల చేసిన జీవో లోని ఆటో మీటర్ల రేట్లు ప్రభుత్వం యూనియన్ నాయకులతో చర్చించినట్లు లేవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మరియు ఆటో యూనియన్ల నాయకుల మధ్య చర్చలు జరిగినప్పుడు 14 నుంచి కిలోమీటర్కు 18 రూపాయలు, అదేవిధంగా కనీస చార్జీని 30 నుండి 40 రూపాయలకు పెంచమని డిమాండ్ చేయగా ప్రభుత్వం ఒప్పుకున్నట్లుగా చర్చలు జరిగాయి అన్నారు. కానీ తాము చేసిన డిమాండ్లు కాకుండా తక్కువ మీటర్ రేట్లు యొక్క జీవోను విడుదల చేసి ఆటో డ్రైవర్ల జీవితాలను మళ్లీ ఇబ్బందులకు నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2020లో ఏదైతే జీవో నెంబర్ 46 ప్రకారమే నిర్ధారించిన జీవోను ప్రస్తుతం 2026 లో కూడా ఆ జీవో ఆధారంగానే తక్కువగా మీటర్ రేట్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం డ్రైవర్లకు ఆమోదయోగ్యంగా లేదని వారు పేర్కొన్నారు. ప్రతిరోజు జంట నగరాల్లోని లక్షలాదిమందిని తమ గమ్యస్థానాలకు చేర్చే ఆటో డ్రైవర్ల పొట్టను కొట్టినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వ్యవస్థలు ఈ తక్కువగా పెంచిన ఆటో మీటర్ల పై చర్చలు జరిపి డ్రైవర్ల బతుకులను నిలబడేలా ఆమోదయోగ్యంగా ఉండేలా పెంచాలని షేక్ మాజీ డిమాండ్ చేశారు. ప్రస్తుతం జారీ చేసిన జీవోను వెనక్కి తీసుకోవాలని ఆటో డ్రైవర్లకు ఆమోదయోగ్యంగా ఉండే మీటర్ రేట్లు పెంచేలా కొత్త జీవోను తీసుకువచ్చి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఆజాద్ ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉస్మాన్ బిన్ అవల్లి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో ధర్నా వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జి మల్లేష్, ఎండి అల్లా బకశ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఉమర్, సాయి కిరణ్ రాజు, కుమార్, ఫయాజ్, శివ, సర్దార్ సింగ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు



# అంకుర ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి  ఆకస్మిక తనిఖీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం పట్టణంలోని అంకుర ఆసుపత్రిని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి (ఐవీడఎూ) డా. రామారావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులు, లేబొరేటరీ (ల్యాబ్), స్కానింగ్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు, ల్యాబ్ పరీక్షల ప్రమాణాలు, స్కానింగ్ సేవల వివరాలతో పాటు సంబంధిత రిజిస్టర్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. రామారావు గారు మాట్లాడుతూ: ఆసుపత్రిలో నిర్వహించే ప్రతి విభాగం ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, అన్ని విభాగాల రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేస్తూ, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని (జశ్రీఅఅఅఝశ్రీ జుఝఎశ్రీఅంప్తఎవత్ం‾ూఝ్) తప్పనిసరిగా పాటించాలని.,
నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని యాజమాన్యానికి స్పష్టం చేశారు. ఈ తనిఖీ సమయంలో అంకుర ఆసుపత్రి మేనేజర్ రామారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ప్రపంచాన్ని వదలని మహమ్మారులు!?

ప్రపంచాన్ని మహమ్మారులు వదలట్లేదు. మొన్న కరోనా, నిన్న ఎబోలా.. నేడు మరోటి. ఇలా ప్రపంచాన్ని ఏదో ఒక వ్యాదితో అతలాకుతలం చేస్తున్నాయి. కరోనాతో ప్రపంచాని అతలాకుతలం చేసింది ప్రతీ ఒక్కరికి తెలిసిందే. ఇప్పటికీ ఆ పీడకలనుంఛి ఇకా కోలుకోలేదు. ఆ తరువాత ఎబోలా వ్యాధి కొన్ని దేశాలపై ముప్పేట దాడి చేసి అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఎనలేని దెబ్బకొట్టింది. ఇలాంటి విపత్తునుండి ప్రపంచం బయటపడక ముందే రష్యాలో మరో వింత వ్యాధి అక్కడి ప్రజలను భయపెడుతోంది. తాజాగా సైబీరియాలోని ఓ పరిశోధన కేంద్రంలో పనిచేసే ల్యాబ్? టెక్నీషియన్? తెలియని ఇన్ఫెక్షన్?తో మరణించడంతో, అధికారులు ముందు జాగ్రత్త చర్యగా వందల మందిని క్వారంటైన్?లో ఉంచారు. అమెరికా విదేశాంగ శాఖ ఈ వార్తపై స్పందించింది. ఈ ఇన్?ఫెక్షన్?/ వ్యాధి గురించి కచ్చితమైన సమాచారాన్ని వెంటనే విడుదల చేయాలని మాస్కోను కోరింది.అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఓ అధికారి మీడియాతో మాట్లాడుతూ, ఆగ్నేయ సైబీరియాలో వెలుగుచూసిన ఈ ఇన్?ఫెక్షన్ వ్యాధి గురించి తమకు సమాచారం ఉందని అన్నారు. ఈ పరిస్థితిని అమెరికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాల(సీడీసీ)తో పాటు ఇతర సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి డాన్ హాఫ్?మెన్ మాట్లాడుతూ, ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అమెరికా గూఢచార యంత్రాంగం సేకరిస్తున్నట్లు తెలిపారు. రష్యాలో అత్యంత ప్రమాదకర ప్లేగ్.. అవుట్ బ్రేక్ అయింది. భయానకంగా విస్తరిస్తోంది. ఓ మరణం సైతం సంభవించింది. వందలాదిమంది క్వారంటైన్ లోకి వెళ్లారు కూడా. ఈ సంఘటనతో ఉలిక్కిపడిందా దేశం. తక్షణ నివారణ చర్యలను తీసుకుంటోంది. అటు అమెరికా సైతం దీనిపై ఆరా తీస్తోంది. ప్లేగ్ అవుట్ వ్యాప్తి చెందిన ఉదంతంపై రష్యాతో సంప్రదింపులు జరుతున్నామని, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటోన్నామని వైట్ హౌస్ వెల్లడించింది. సైబీరియాలో గల ఓ రహస్య ప్లేగ్ రీసెర్చ్ ల్యాబ్‌లో అనుకోకుండా చోటుచేసుకున్న ప్రమాదం వల్ల ప్లేగ్ అవుట్ బ్రేక్ అయినట్లు రష్యా చెబుతోంది. ఇర్కుట్స్క్ యాంటీ ప్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తోన్న సైంటిస్ట్ డారియా షిపిలోవా దీని బారిన పడ్డారు. న్యుమోనియాతో హఠాత్తుగా మరణించారు. ఈ ల్యాబ్ నుంచి అత్యంత ప్రమాదకరమైన లైవ్ బ్యాక్టీరియా బయటకు వచ్చిందనే అనుమానాలతో వందలాది మందిని స్థానిక అధికారులు క్వారంటైన్‌లో ఉంచారు. ప్లేగ్ వ్యాప్తి చెందడానికి కారణం అయ్యే లైవ్ బ్యాక్టీరియా ఉన్న ల్యాబ్ టెస్ట్ ట్యూబ్‌ను ఆ సైంటిస్ట్ ప్రమాదవశాత్తూ పగలగొట్టినట్లు రీసెర్చ్ సెంటర్ ప్రాథమికంగా అంచనా వేసింది. మరణించడానికి కొద్ది గంటల ముందు ఈ విషయాన్ని డారియా స్వయంగా ఆసుపత్రి సిబ్బందికి వివరించినట్లు రష్యా మీడియా తెలిపింది. అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న ఆమె.. టెస్ట్ ట్యూబ్ పగిలిన తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. రెండు రోజుల్లోనే మరణించారు. మంగోలియా సరిహద్దుకు ఆనుకుని ఉండే బురియాటియాలో ఉంటుందీ రీసెర్చ్ సెంటర్. దీంతో అటు మంగోలియా కూడా నివారణ చర్యలను తీసుకుంటోంది. ఆమె మరణం తరువాత రష్యా ప్రభుత్వం వేగంగా స్పందించింది. కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ప్రారంభించింది. డారియాకు ట్రీట్మెంట్ అందించిన ఆసుపత్రిలో దాదాపు 200 మందిని క్వారంటైన్ చేసింది. ఈ రీజియన్ లోని ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేసింది. ఈ మరణానికి గల అసలు కారణం న్యుమోనిక్ ప్లేగ్ అని ప్రాథమికంగా నిర్ధారించిందక్కడి ప్రభుత్వం. ఎర్సినియా పెస్టిస్ అనే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వల్ల ప్లేగ్ వ్యాధి సంభవించినట్లు తేల్చింది. మధ్య యుగంలో పలువురి ప్రాణాలను బలిగొన్న బ్లాక్ డెత్ మహమ్మారికి ఈ బ్యాక్టీరియానే కారణం. సాధారణంగా ప్లేగ్‌లో బుబోనిక్, న్యుమోనిక్, సెప్టిసిమిక్ అనే మూడు రూపాలు ఉంటాయి. వీటిలో శ్వాసకోశ వ్యవస్థపై నేరుగా దాడి చేసే న్యుమోనిక్ ప్లేగ్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. జ్వరం, శ్వాస ఆడకపోవడం, దగ్గు వంటి ప్రాథమిక లక్షణాలు ఇందులో కనిపిస్తాయి. అదే ఇప్పుడు రష్యాలో అవుట్ బ్రేక్ అయినట్లు వార్తలొస్తోన్నాయి. ఈ నేపథ్యంలో మాస్కో హెల్త్ నిపుణులు రంగంలోకి దిగారు. శానిటేషన్ వింగ్ చీఫ్ డాక్టర్ అన్నా పోపోవా స్వయంగా ఉన్నతాధికారులతో కలిసి సైబీరియా చేరుకుని ఈ ల్యాబ్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని, ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని కోరారు. సైబీరియాలోని యాంటీ–ప్లేగ్? పరిశోధన కేంద్రంలో ఇటీవల ఓ ప్రమాదం జరిగినట్లు సీఎన్ఎస్ వార్త సంస్థ నివేదించింది. ఆ తర్వాత అక్కడ పనిచేసిన ఒక ల్యాబరేటరీ టెక్నీషియన్? తెలియని ఇన్?ఫెక్షన్?తో మరణించారు. ఇర్కుట్స్క్? సమీపంలోని షెలెఖోవ్?లో ఉన్న యాంటీ–ప్లేగ్? రీసెర్చ్? ఇన్?స్టిట్యూట్?లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరోవైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పోట్రెబ్నాడ్జోర్? దీనిపై కీలక విషయాలు వెల్లడించింది. సదరు ఉద్యోగి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది. అతనికి న్యుమెనియా లాంటి లక్షణాలు మాత్రం కనిపించాయని, అయితే ఆ వ్యాధి లేదా ఇన్?ఫెక్షన్ ఏమిటో ఇంకా నిర్ధరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇర్కుట్స్క్? , షెలెఖోవ్? నగరాల్లో పారిశుద్ధ్యం లేక అంటువ్యాధులు బాగా ప్రబలుతున్నాయని రోస్పోట్రెబ్నాడ్జోర్? పేర్కొంది. ఏది ఏమైనప్పటికీ, ల్యాబ్? ఉద్యోగి మృతి కేసులో తాము ప్రత్యేక ప్రోటోకాల్?ను అమలు చేస్తున్నట్లు తెలిపింది. అయితే న్యుమోనిక్ ప్లేగ్? సంభవించి ఉండవచ్చనే ఆందోళనలు చెలరేగాయి. మరణించిన ల్యాబ్ టెక్నీషియన్? ఒక 28 ఏళ్ల మహిళ అని, ఆమె బహుశా ప్లేగ్? వ్యాధితో మరణించి ఉంటుందని బురియాటియా రిపబ్లిక్ నాయకుడు అలెక్సీ సిడెనోవ్? పేర్కొన్నారు. ప్లేగ్ వ్యాధి వ్యాపిస్తోందని వార్తల నేపథ్యంలో, ప్రధాన వైద్యాధికారులతో స్థానిక అంటువ్యాధుల నివారణ మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఆ తర్వాత ఇర్కుట్స్క్? గవర్నర్? ఇగోర్ కోబ్జెన్? మాట్లాడుతూ, ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని కోరారు. షెలెఖోవ్ పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరోవైపు ఇన్?ఫెక్షన్? ప్రబలిన పరిశోధన కేంద్రానికి సమీపంలో ఉన్న అల్యూమినియం కర్మాగారం తమ సిబ్బందిని ముఖానికి మాస్కులు ధరించాలని ఆదేశించింది. సదరు కర్మాగారం అధిపతి ఆర్టెమ్ ఫోమినిఖ్? మాట్లాడుతూ, ఈ ఇన్?ఫెక్షన్ వ్యాప్తిపై దేశంలో ఊహాగానాలు, రూమర్లు, పరస్పర విరుద్ధంగా ఉన్న నివేదికలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. ప్రజలు వాటిని నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు మరణించిన ల్యాబ్? టెక్నీషియన్?తో సన్నిహితంగా ఉన్న వారందరినీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచారని, ప్రస్తుతం వారిలో ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించలేదని ఆయన అన్నారు.మరోవైపు అధికారులు ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని ప్రసూతి కేంద్రంలో ఐసోలేషన్ ప్రోటోకాల్? అమలు చేస్తున్నారు. మరోవైపు రష్యన్ అధికారులు అంతా బాగానే ఉందని చెబుతున్నప్పటికీ, అధికారులు చేపడుతున్న చర్యలు ప్రజల్లో ఆందోళన పెంచుతోంది. కాగా, గతంలో రోస్పోట్రెబ్నాడ్జోర్?కు నాయకత్వం వహించిన ఒనిషెంకో మాట్లాడుతూ, ఇది ప్లేగ్ వ్యాధి కాకపపోవచ్చు అని అభిప్రాయపడ్డారు. ఇంకా ఇది ఏమిటో నిర్ధరించబడలేదని, కానీ ఆ వ్యాధి వ్యాపించే అవకాశం లేదని అన్నారు.యెర్సినియో పెస్టిస్? అనే బాక్టీరియా వల్ల ప్లేగ్ వ్యాధి సోకుతుంది. ఇందులో ఉండే మూడు రకాల్లో న్యుమోనిక్ ప్లేగ్ ఒకటి. ఈగలు, జంతువులు, సంపర్కం ద్వారా వ్యాపించే ప్లేగ్? కంటే, ఇది చాలా భిన్నంగా ఉంటుంది. న్యుమోనిక్ ప్లేగు శ్వాసకోశ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటుంది. అంతేకాదు గాలి ద్వారా మానవుల్లో ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. యూఎస్? సెంటర్స్? ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వారి పత్రాల ప్రకారం, న్యుమోనిక్ ప్లేగు సోకిన వారిలో అధిక జ్వరం, తలలో అసౌకర్యం, అలసట వంటి లక్షణాలు ఉంటాయి. ఆ తర్వాత వేగంగా న్యుమోనియా, శాసతీసుకోవడంతో ఇబ్బందులు, ఛాతీలో అసౌకర్యం, దగ్గు, అప్పుడప్పుడు రక్త స్రావం లేదా ద్రవరూపంలో స్రావాలు బయటపడడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఏది ఏమైనా మరో పెనువిపత్తుగా మారకముందే హెల్త్ నిపుణులు అప్రమత్తమై వ్యాధి వ్యాప్తి చెందకుండా అరికట్టాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.

# అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## 2026 నవంబర్ 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ ఓటర్ల జాబితా తయారీ

## ఫారం–18 దరఖాస్తులకు నవంబర్ 6 చివరి గడువు

## అర్హులైన ప్రతి పట్టభద్రుడికి సమాచారం అందేలా విస్తృత ప్రచారం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వరంగల్––ఖమ్మం––నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను కొత్తగా తయారు చేస్తున్నందున, అర్హత కలిగిన పట్టభద్రులు తప్పనిసరిగా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.2023 అక్టోబర్ 31 నాటికి పట్టభద్రులైన వారు అర్హులుగా, 2026 నవంబర్ 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాను కొత్తగా తయారు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. 2027 మార్చిలో శాసనమండలిలో ఏర్పడ నున్న ఖాళీ నేపథ్యంలో ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

**ఫారం–18 సమర్పించాలి :**

వరంగల్––ఖమ్మం––నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటరుగా నమోదుకు అర్హత ఉన్న పట్టభద్రులు ఫారం–18లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంతో పాటు సంబంధిత ఏఈఆర్ఓ/అధికారికి ఫారం–18ను నేరుగా కూడా అందజేయవచ్చని తెలిపారు. అవసరమైన ఆధార పత్రాలను దరఖాస్తుతో పాటు సమర్పించాలని సూచించారు.ఫారం–18 దరఖాస్తులు సమర్పించేందుకు నవంబర్ 6 చివరి తేదీ అని కలెక్టర్ స్పష్టం చేశారు. చివరి తేదీ వరకు వేచి ఉండకుండా అర్హులైన పట్టభద్రులు ముందుగానే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. నవంబర్ 20 నాటికి ముసాయిదా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి, నవంబర్ 25న ప్రచురిస్తారని, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తులు స్వీకరిస్తారని, తుది ఓటర్ల జాబితాను డిసెంబర్ 30న ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



**విద్యాసంస్థలు, బ్యాంకుల్లో ప్రచారం చేయాలి :**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు, సర్వీస్ అసోసియేషన్లు, ఇతర సంస్థల అధికారులు తమ పరిధిలోని అర్హత కలిగిన పట్టభద్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు.డిగ్రీ, పీజీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలకు సమాచారం పంపించి అర్హులైన పట్టభద్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ అన్ని బ్యాంకులకు సమాచారం అందించి అర్హులైన ఉద్యోగులు, పట్టభద్ర ఖాతాదారులకు విషయం తెలియజేయాలని తెలిపారు.తహసీల్దార్లు, ఏఈఆర్ఓలు తమ పరిధిలోని మండలాలు, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రాలు, గ్రామాల్లో టామ్‌టామ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రతిరోజూ ప్రచారం నిర్వహించాలని తెలిపారు.అర్హులైన పట్టభద్రులకు ఫారం–18 ఎలా సమర్పించాలి, చివరి తేదీ నవంబర్ 6 అనే విషయాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. స్థానిక సిబ్బంది ద్వారా కూడా సమాచారాన్ని ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటర్ల జాబితాలో తన పేరు నమోదు చేసుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఈ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 1/70 చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలి.

## సబ్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించిన. మాస్ లైన్ ఖ.రంగారెడ్డి,

అక్షర కలం / భద్రాచలం






విద్యుత్ చార్జీలు తగ్గించాలి అర్హులైన పేదలకు పెన్షన్లు అందించాలి నిత్యవసర సరుకులు ధరలను తగ్గించాలని జూ×మీా మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన సందర్భంగా ఖ రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల విద్యుత్ చార్జీలు పెంచుతూ సర్కులర్లు ఇవ్వడానికి నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. విద్యుత్ చార్జీలు తగ్గేంతవరకు పోరాటాలు నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రజలతో పిలుపునిచ్చారు. విద్యుత్ చార్జీలు పెంచి అదనంగా ప్రజల కు భారంగా మారుతాయి అని ఆయన అన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారందరికీ గుర్తించి పెన్షన్లు అందజేయాలని ఆయన తెలిపారు. ఇప్పటికే అనేకమందికి అర్హులైన వారికి పెన్షన్లు దాకా ఇబ్బందులు పడుతున్నారని వారిని వెంటనే గుర్తించి వారికి పెన్షన్ అందజేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఈ ధరలు పెరగడం వల్ల ప్రజల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన గుర్తు చేశారు. నిత్యవసర సరుకులు ధరల్ని తగ్గించకుంటుంటే ప్రజలు ఇబ్బందులు పాలవుతారని ఆయన తెలిపారు బియ్యం పప్పు ఉప్పు ధరలు ఇప్పటికే పెరగడం వల్ల ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రజలు ఐక్యంగా పోరాడి ధరలను తగ్గించేంతవరకు ప్రజల పోరాటం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజవర్గంలో ఇసుక లారీల బెడద రోజురోజుకీ ఎక్కువ అవుతుందని ఇసుక ర్యాంపుల వల్ల రోడ్లు పూర్తిగా దంశమైపోయాయని గర్భిణీ స్త్రీలు, వికలాంగులు, ముసలి వారు ప్రయాణం చేయాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని హాస్పిటల్ ఎమర్జెన్సీ గా వెళ్లాలంటే చర్ల నుండి భద్రాచలం వరకు మూడు గంటల ప్రయాణం పడుతుందని అందువల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఇసుక ర్యాంపుల వల్ల అనేకమంది ప్రజలు యాక్సిడెంట్ అయి పిట్టల రాలిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడిన చందంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఒక క్రమ పద్ధతింగా ఇసుక రాంపులను నడపకుండా విచ్చలవిడిగా ఆర్థిక బలంతో రాజకీయ బలంతో కొంతమంది వ్యక్తులు నడుపుతున్నారని ఆయన గుర్తు చేశారు. చట్టాల్ని పట్టించుకోకుండా వివరిస్తున్న వారిని గుర్తించి ఇసుకరాంపులను నిలుపుదల చేసి ప్రజల ప్రాణాల్ని కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం ఏజెన్సీ ఏరియా అయినప్పటికీ గిరిజన చట్టాలని 1/70 లాంటి చట్టాలని ప్రతిష్టంగా అమలు చేయకుండా గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఏజెన్సీ చట్టాల్ని కాపాడుతూ వ్యవహరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వమే విస్మరించి వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. గిరిజన చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేసి నిరుపేదలైన వారికి ఇల్లు లేని వారికి ఇంటి స్థలాన్ని కేటాయించి ఇల్లు కట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టాలు అమలు చేయకుండా చట్టాల్ని ఉల్లంఘిస్తే ప్రజా ఆగ్రానికి గురికాక తప్పదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కి గుర్తు చేశారు. భవిష్యత్తులో డిమాండ్ ల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాటం నిర్వహించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు ఖ కల్పన, = మధుసూదన్ రెడ్డి, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు, దాసరి సాయన్న,ౣణాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ౣూఔ డివిజన్ అధ్యక్షురాలు మునిగెల మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల బలోపేతానికి ప్రత్యేకంగా ప్రణాళికల రూపొందించి అమలు చేస్తున్నాం... ఐటీడీఏ, పిఓ,బి. రాహుల్,

అక్షర కలం / భద్రాచలం





మారుమూల ప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ సంక్షేమ పథకాలతో ఎస్ హెచ్ జి గిరిజన మహిళలకు, రైతులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ బృందం సభ్యులకు తెలిపారు. మంగళవారం నాడు ఐటీడీఏ పీవో బి రాహుల్ ను తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన ఐ ఐ ఎఫ్ బృందం సభ్యులతో ఐటీడీఏ ఆధ్వర్యంలో నడపబడుతున్న శాఖల వివరాలు, జిసిసి ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ ద్వారా మహిళలకు ప్రత్యేకంగా చేయూత అందించడానికి వారు తయారు చేసే న్యూట్రిషన్ ఆహార పదార్థాలను ప్రత్యేక సందర్భాలలోనే కాక మార్కెటింగ్ సౌకర్యం కల్పించడానికి భద్రగిరి మార్ట్ ఏర్పాటు చేసి వారికి ఆర్థికంగా చేయూత అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎం ఎస్ ఎం ఈ గ్రూప్ మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లు లండన్ వరకు పేరుగాంచాయని, మన్ కి బాత్ లో ప్రధానమంత్రి ప్రశంసించిన ఈ పదార్థాలను ప్రజలు బాగా ఇష్టపడుతున్నారని, బిస్కెట్లతో పాటు ఇప్పపువ్వ లడ్లు, బర్ఫీ, చాక్లెట్లు, ఇప్ప నూనె, అటవీ ఉత్పత్తులు ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు భద్రగిరి మార్ట్ లో అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. జిసిసి ద్వారా ఆశ్రమ పాఠశాలలకు ,గురుకులాలకు నిత్యవసర సరుకులు సరఫరా చేస్తున్నామని అన్నారు. గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి పెట్రోల్ పంపులు నెలకొల్పడం జరిగిందని అన్నారు.గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదివే విద్యార్థుల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ప్రత్యేకంగా ప్రాథమిక దశ నుండి విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ఒకటి, రెండు, మూడు ప్రవేశపెట్టడంతో చిన్నారుల విద్యాభ్యాసం మెరుగుపడి పాఠశాలల్లో హాజరు శాతం పెరిగిందని అన్నారు.గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఐఐటీకి 15 మంది నీట్ కు 25 మంది ఎంబిబిఎస్ కు 8 మంది సెలెక్ట్ కావడంతో వారికి ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు నేటితరం యువతీ యువకులకు తెలియజేయడానికి గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే గిరిజనుల గోత్రాలు తెలియజేసే ఇలవేల్పుల గ్రంధాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు. గిరిజన గ్రామాలలో నివసించే గిరిజన మహిళలు స్వయం ఉపాధి ద్వారా పొందుతున్న వారిని గుర్తించి వారు తయారు చేసే ప్రొడక్ట్స్ తయారీ విధానము తెలుసుకొని వారిని మరింత అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి రాష్ట్రంలోని ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో పర్యటించి వారి వివరాలు సేకరించడానికి రావడం జరిగిందని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్మెంట్ షరబిందో పాండే గౌడ్ షిండే ప్రొఫెసర్లు పిఓ కి తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఎం జిసిసి రామానందం, ఫారెస్ట్ పాల్వంచ డివిజన్ మేనేజర్లు మాధవి, విజయకుమారి, ప్లాంట్ మేనేజర్లు సురేష్ కుమార్, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, జిసిసి మేనేజర్లు జయరాజ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్యారం, కోమారారం, పోలారం సబ్‌స్టేషన్లలో విద్యుత్ సరఫరా పరిస్థితినిపరిశీలిచిన నోడల్ అధికారి మధుసూదన్ రావు.

అక్షరకలం ఇల్లందు ప్రతినిది :-

మాణిక్యారం కొమరారం పోలారం సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా పరిస్థితిని మంగళవారం నోడల్ అధికారి పి .మధుసూదన్ రావ్ విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని టీజీఎన్‌పీడీసీఎల్ నోడల్ అధికారి , జియం పి .మధుసూదన్ రావ్ సూచించారు. మంగళవారం మాణిక్యారం, కోమారారం, పోలారం సబ్‌స్టేషన్లను సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించారు. సబ్‌స్టేషన్ల పనితీరు, విద్యుత్ సరఫరా స్థిరత్వం, స్థానిక లోడ్ల పరిస్థితిని పరిశీలించి క్షేత్రస్థాయి సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఇల్లందు ఎస్ పి మ్ ను సందర్శించి ఫెయిల్ అయిన నియంత్రికల రిపేర్ లను పరిశీలించారు. అన్ని కెపాసిటీల ట్రాన్స్ఫార్మర్ లను అందుబాటులో ఉంచుకొని ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్ అయిన 24 గంటలలోపు డిపార్ట్మెంట్ వెహికిల్ ద్వారా ట్రాన్స్పోర్ట్ చేసి మార్చాలని అన్నారు. వ్యవసాయ సీజన్ నేపథ్యంలో విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఏదైనా అంతరాయం ఏర్పడితే వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించాలని అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. రైతులు, వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజలతో నేరుగా మాట్లాడి విద్యుత్ సరఫరా పరిస్థితిపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేవని ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులకు తెలిపారు. ఫెయిల్ అయిన ట్రాన్స్ఫార్మర్ లను కూడా సకాలంలో అందిస్తున్నారని తెలిపినారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని నోడల్ అధికారి , జియం పి .మధుసూదన్ రావ్ పేర్కొన్నారు. ఈ పర్యటన లో వెంకటేశ్వర్లు డి ఇ ఎంఆర్టి అండ్ కన్స్ట్రక్షన్ ఏ డిఇ లు రామారావు, రాంబాబు, ఏ ఈ లు సతీష్, రజియా తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



# ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్టు
# విజయాల పరంపర

## పాక్‌పై భారత్ సంచలన విజయం నమోదు

ఆసియా క్రీడల్లో భారత హాకీ జట్టు తన 10 ఏళ్ల విజయ పరంపరను కొనసాగించింది. ఉత్కంఠభరితమైన సెమీఫైనల్‌లో పాకిస్థాన్‌ను 4–3 తేడాతో ఓడించి భారత హాకీ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి స్వర్ణ పతక పోరుకు అర్హత సాధించింది. భారత విజయంలో కీలక పాత్ర పోషించిన కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేయగా.. సుఖ్‌జీత్ సింగ్, అభిషేక్ చెరొక గోల్ సాధించారు. స్కోరు 3–3తో సమమైన తర్వాత 60వ నిమిషంలో భారత్ తన చివరి గోల్‌ను నమోదు చేసింది. గిఫు ప్రిఫెక్చురల్ గ్రీన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ ఎంతో ఉత్కంఠభరితంగా సాగింది. భారత్ తరఫున కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్ చేశాడు. 5వ, 13వ నిమిషాల్లో లభించిన పెనాల్టీ కార్నర్లను గోల్స్‌గా మలచి భారత్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత 23వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ గోల్ చేసి జట్టుకు ఆధిక్యాన్ని అం'రాకా'లో ఐశ్వర్య లక్ష్మి లేనట్లే?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రాకా'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అల్లు అర్జున్ కెరీర్‌లోనే అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నట్లు చిత్రబృందం చెబుతోంది. దీంతో సినిమా కథ, నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన ప్రతి అప్‌డేట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా ఈ సినిమాలో అల్లు అర్జున్



సరసన పలువురు ప్రముఖ కథానాయికలు కనిపించనున్నారనే వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. దీపికా పదుకొణె, రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్ వంటి పేర్లు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌తో ముడిపడి ప్రచారంలో ఉన్నాయి. ఈ క్రమంలో మరో హీరోయిన్ పేరు కూడా తెరపైకి వచ్చింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ సినిమాల్లోనూ గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి 'రాకా'లో నటించబోతున్నారంటూ ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్త అభిమానుల్లోనూ ఆసక్తిని పెంచింది. అయితే తాజాగా ఈ ప్రచారంపై ఐశ్వర్య లక్ష్మి స్వయంగా స్పందించింది. తాను 'రాకా' సినిమాలో భాగం కాదని ఆమె స్పష్టం చేసింది. అంతేకాదు, తనను ఎవరైనా ఈ సినిమాలో చేర్చాలని సరదాగా స్పందించడం ఆసక్తికరంగా మారింది. దీంతో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఐశ్వర్య లక్ష్మి 'రాకా' తారాగణంలో లేరని భావించవచ్చు. అయితే సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండటంతో భవిష్యత్తులో తారాగణానికి సంబంధించి మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉంది. అల్లు అర్జున్, అట్లీ కలయికలో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. అట్లీ గతంలో భారీ కమర్షియల్ అంశాలతో సినిమాలను తెరకెక్కించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు అల్లు అర్జున్‌తో కలిసి చేస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను మరింత భారీ స్థాయిలో రూపొందిస్తున్నట్లు సమాచారం. సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు భాగం కానున్నారనే ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా కథకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ కీలక మహిళా పాత్రలు ఉండనున్నాయని, వాటి కోసం స్టార్ హీరోయిన్లను తీసుకుంటున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే పూర్తి తారాగణంపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించే వరకు ప్రచారంలో ఉన్న పేర్లను నిర్ధారించలేం. 'రాకా' సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. కథ, నటీనటులు, సాంకేతిక విభాగం ఇలా ప్రతి విషయంలోనూ భారీగా ప్లాన్ చేస్తున్న ఈ సినిమా అల్లు అర్జున్ అభిమానుల్లోనే కాకుండా ఇతర భాషల ప్రేక్షకుల్లోనూ ఆసక్తిని పెంచుతోంది.




## ర్యాంకింగ్స్‌లో శ్రీ చరణి సరికొత్త రికార్డు

భారత యువ స్పిన్నర్ శ్రీ చరణి ఐసీసీ మహిళల టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో సరికొత్త రికార్డు సృష్టించింది. కెరీర్‌లోనే అత్యుత్తమంగా 817 రేటింగ్ పాయింట్లకు చేరుకుంది. దీంతో 2018 నవంబర్‌లో ఆస్ట్రేలియా బౌలర్ మేగన్ షట్ సాధించిన 806 పాయింట్ల రికార్డును అధిగమించింది. మహిళల టీ20 క్రికెట్లో మరే బౌలర్ ఇప్పటివరకు ఈ స్థాయిలో రేటింగ్ అందుకోలేదు. ఇప్పటికే టీ20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్‌గా ఉన్న చరణి.. ఇప్పుడు ఆ స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో చరణి అద్భుతంగా రాణించింది. జపాన్‌పై 4/10తో కెరీర్‌లోనే అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన నమోదు చేసింది. అనంతరం శ్రీలంకతో జరిగిన స్వర్ణ పతక మ్యాచ్‌లో రెండు వికెట్లు పడగొట్టింది. ఈ మ్యాచ్‌లో భారత్ 147 పరుగుల తేడాతో గెలిచి స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## రచితా రామ్ బుగ్గలు గిల్లిన అభిమాని

కన్నడ స్టార్ హీరోయిన్, 'డింపుల్ క్వీన్'గా పేరుగాంచిన రచితా రామ్‌కు తన పుట్టినరోజు వేడుకల్లో ఒక అభిమాని నుంచి ఊహించని, ఆసక్తికరమైన అనుభవం ఎదురైంది. సెల్ఫీ తీసుకున్న ఆనందంలో ఓ యువకుడు ఆమె బుగ్గలు గిల్లగా, రచిత ఏమాత్రం కోపగించుకోకుండా చిరునవ్వుతో స్పందించి తన అభిమానుల మనసు గెలుచుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా రచితా రామ్ తన పుట్టినరోజును అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అక్టోబర్ 3న అర్ధరాత్రి నుంచే బెంగళూరులోని ఆర్‌ఆర్ నగర్‌లో ఉన్న ఆమె నివాసం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు చేరుకున్నారు. ఆమె నటించిన పాత్రల భారీ కటౌట్లతో ఆ ప్రాంతమంతా పండగ వాతావరణం నెలకొంది. అభిమానుల ప్రేమకు స్పందించిన రచిత, వారితో కలిసి ఫొటోలు దిగుతూ సందడి చేశారు. ఈ క్రమంలోనే ఓ యువకుడు సెల్ఫీ తీసుకున్న తర్వాత ఆప్యాయంగా ఆమె రెండు బుగ్గలను గిల్లాడు.

## 'మొహబ్బత్' సినిమా టీజర్ ఆవిష్కరణ!

సంతోష్ రాజా, శ్రేయాస్ సేన్ ప్రధాన జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'మొహబ్బత్'. ఏబీఎస్ ప్రొడక్షన్స్ పతాకంపై మ్యాక్ దర్శకత్వంలో అఫ్రోజ్ షేక్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాయలసీమ నేపథ్యంలో జరిగిన యదార్థ సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకుంటున్న ఈ మ్యూజికల్ ఎమోషనల్ లవ్‌స్టోరీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఆవిష్కరణోత్సవం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక వేడుకకు ప్రముఖ హీరో నవదీప్ మరియు టాలెంటెడ్ డైరెక్టర్ కరుణకుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వీరితో పాటు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సలీమ్ షేక్, దర్శకుడు మ్యాక్, సినిమాటోగ్రఫర్ వైఎస్ కృష్ణ, రచయిత కలాం, నటులు అజయ్ ఘోష్, ఈశ్వర్ సాయి, మనోజ్, సాత్విక్, సంతోషి, దుర్గ తదితరులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేదికపై చిత్ర యూనిట్ సభ్యుల సమక్షంలో హీరో నవదీప్ సినిమా టీజర్‌ను ఆవిష్కరించి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నవదీప్ మాట్లాడుతూ.. నిర్మాత అఫ్రోజ్ అమెరికాలో మంచి ఉద్యోగం చేస్తూనే, తన సొంత ఊరిలో ఒక స్కూల్‌ను నిర్మించడమే కాకుండా, ఇప్పుడు తన కలల సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. వారు ఎంతో అంకితభావం ఉన్న నిర్మాతలుగా కనిపిస్తున్నారు. ఈ సినిమా ద్వారా దర్శకుడు ఎంతో మంది కొత్త టాలెంటెడ్ నటీనటులను ఇండస్ట్రీకి పరిచయం చేసి ప్రోత్సహించడం అభినందనీయం. చిత్రంలోని విజువల్స్ మరియు టీజర్ చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమా ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. నటుడు అజయ్ ఘోష్ మాట్లాడుతూ.. అమెరికాలో సుమారు 25 సంవత్సరాలుగా ఉద్యోగం చేసిన అఫ్రోజ్ గారు, ఇన్నేళ్ల తర్వాత సినిమా తీయాలనే తన కలను నిజం చేసుకుంటున్నారు. సినిమా నిర్మాణం అనేది సామాన్యమైన విషయం కాదు, ఇదొక ఎంతో టఫ్ జాబ్. అలాంటి రంగంలో అడుగుపెట్టిన వీరు ఇండస్ట్రీలో మంచి నిర్మాతలుగా ఉన్నత స్థాయికి చేరాలని ఆశిస్తున్నాను. ఇది 'ప్రేమిస్తే' సినిమాను తలపించేలా సాగే ఓ డిఫరెంట్ అండ్ ఎమోషనల్ లవ్‌స్టోరీ. రాయలసీమ వాస్తవ సంఘటనల నేపథ్యంలో సాగే ఈ కథ ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సునీల్ కశ్యప్ అందించిన సంగీతం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది" అని పేర్కొన్నారు.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# ప్రజాస్వామ్య పరిరక్షణకై 'ఓటు బచావో - దేశ్ బచావో' లాంగ్ మార్చ్

--నల్గొండలో 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో

బారీ ర్యాలీ

-- సీఈసీ దిష్టిబొమ్మ దహనం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా 'ఇండియా' కూటమి పిలుపు మేరకు నల్గొండ పట్టణంలో "ఓటు బచావో - దేశ్ బచావో" నినాదంతో మంగళవారం బారీ లాంగ్ మార్చ్ నిర్వహించారు. నల్గొండలోని డైట్ ఐటీఐ కళాశాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ సాగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపిన అనంతరం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..కేంద్రంలోని అధికార బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాల ఒత్తిళ్లకు తలొగ్గి ఎన్నికల కమిషన్ వారి తొత్తుగా వ్యవహరిస్తోందని నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల మంది పేదల ఓట్లను అక్రమంగా తొలగించడం నియంతృత్వ, రాచరిక పోకడలకు అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలను సుప్రీంకోర్టు



సైతం తప్పుపట్టిందని, వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ?పేదల ఓట్లను తొలగించే హక్కు ఎన్నికల కమిషన్‌కు ఎవరిచ్చారని, తొలగించిన ఓట్లన్నింటినీ వెంటనే తిరిగి నమోదు చేయాలని స్పష్టం చేశారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి, కేవలం అధికారమే పరమావధిగా బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఇటువంటి అనైతిక చర్యలను అడ్డుకునేందుకు ప్రజా ఆందోళనలను మరింత తీవ్రతరం చేసి మోదీ, అమిత్ షా ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల సంఘాన్ని నిర్వీర్యం చేసిన బీజేపీకి దేశాన్ని పాలించే అర్హత లేదని స్పష్టం చేశారు.

**?కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు:**

ఈ ఆందోళన కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, రాష్ట్ర నాయకురాలు సుకన్య పాల్గొన్నారు. టీజేఎస్ నుంచి గుండెబోయిన నాగేశ్వర్ రావు, పులి పాపయ్య, జగన్నాథం, శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు గజ్జి రవి, బొమ్మిడి నాగేష్, బొంగరాల నరసింహ, బి.ఎన్. చారి, వెంకన్న, అక్కెనపల్లి అంజి, బొమ్మపాల అశోక్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎడ్ల ప్రవీణ్, గధగోని కొండయ్యా, లింగాల వెంకన్న, గాయం శామ్ సుందర్ రెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

--చందూరులో మండల స్థాయి అవార్డుల ప్రదానం..



**అక్షరకలం,చందూరు**

విద్యార్థుల విద్యాభివృద్ధికి, నాణ్యమైన విద్యాబోధనకు అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించారు. చండూరులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. యాదగిరి, మండల విద్యాధికారి ఊట్కూరు సుధాకర్ రెడ్డి, తుమ్మలపల్లి సర్పంచ్ బోయపల్లి రాజేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల మండల అధ్యక్షులు, ఎంఆర్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా రావిరాల అరుణ (స్కూల్ అసిస్టెంట్--తెలుగు), ఎస్.కె. మజీద్ (స్కూల్ అసిస్టెంట్--తెలుగు), అనిల్ కుమార్ (స్కూల్ అసిస్టెంట్--ఇంగ్లీష్), కే. సత్యవతి (ఎస్జీటీ), ఎన్. అనిత (ఎస్జీటీ), బి. చైతన్య (ఎస్జీటీ), కే. శరత్ బాబు (ఎస్జీటీ), జి. శ్రీనివాసులు (ఎస్జీటీ), కె. అనిత (ఎస్జీటీ), ఆర్. చౌకీసింగ్ (ఎస్జీటీ), ఆరంజ్యోతి (కేజీబీవీ)లను ఎంపిక చేసి అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా భవిష్యత్తులో మరింత అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

## మాదిగ విద్యార్థి ఫెడరేషన్ జాతీయ ప్రతినిధుల సభకు పయనం



**అక్షరకలం బిబినగర్**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించే మాదిగ విద్యార్థి ఫెడరేషన్ జాతీయ ప్రతినిధుల సభకు మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు బయలుదేరి వెళ్లారు. ?వర్గీకరణ ఫలాలను విద్యార్థులు అందిపుచ్చుకోవడం, ఉన్నత విద్య, ఉపాధి కల్పన మరియు విద్యార్థుల భవిష్యత్తుపై దిశానిర్దేశం చేసి మోటివేట్ చేయడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొట్ట వెంకటేశ్వర్లు, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు మద్దూరి నర్సింగరావు మాదిగ నాయకత్వంలో ఈ పయనం సాగింది. ?ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దళిత రత్న సోమవారం శంకర్ మాదిగ, మద్దూరి జంగయ్య, పొట్ట నవీన్ కుమార్, ఎంఎస్పీ అధికార ప్రతినిధి దేవరకొండ రమేష్, ఉపాధ్యక్షులు పెరుమండ్ల వంశీకృష్ణ, కోశాధికారి పొట్ట మహేష్, సాంస్కృతిక కార్యదర్శి ఒగ్గు నాగరాజు, పట్టణ అధ్యక్షుడు గోల్కొండ మహేష్, బ్రాహ్మణపల్లి అధ్యక్షుడు పేరుమాండ్ల సంతోష్, విద్యార్థి ఫెడరేషన్ నాయకులు పొట్ట నరసింగరావు, పొట్ట వెంకటస్వామి, పొట్ట అనిల్, పొట్ట భరత్ కుమార్, మంచాల లాలయ్య, పొట్ట దివాకర్, గుండె వంశీ కుమార్, రాపోలు రాము, తిక్క సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ భద్రతకు సర్పంచ్ శ్రీలత సుందర్ ప్రత్యేక చొరవ

**అక్షర కలం, చౌటుప్పల్**

చౌటుప్పల్,పంతంగి గ్రామంలో ప్రజల భద్రత,నేరాల నియంత్రణ,అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచే ఉద్దేశంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్,ఎస్సై నర్సిరెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని సీసీ కెమెరాల వ్యవస్థను ప్రారంభించారు.గ్రామానికి చెందిన కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్,సత్యనారాయణలు రూ.5.60 లక్షల విలువైన 26 సీసీ కెమెరాలను విరాళంగా అందించడం అభినందనీయమని సీఐ మన్మధకుమార్ పేర్కొన్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా ప్రధాన కూడళ్లు,రహదారులు,ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.ప్రజలు కూడా పోలీసులకు




సహకరిస్తూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్,పంచాయతీ కార్యదర్శి కే. పద్మజ,వార్డు సభ్యులు సప్పిడి ప్రభాకర్‌రెడ్డి,మాధగోని పరమేశ్వరి శంకర్,అంతటి సౌజన్య ప్రవీణ్,మాజీ సర్పంచులు చీరిక సంజీవరెడ్డి,అంతటి రమేష్ గౌడ్,గ్రామ పెద్దలు,ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన కమిటీ ఏర్పాటు

**చిట్యాల : అక్టోబర్ 06 (అక్షర కలం)**



నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేడి విష్ణువర్ధన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జక్కల రాజు, నారగోని లింగస్వామి, అందె శేఖర్లను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా మెట్టు వెంకటేష్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామంలోని స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నిక పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

**అక్షరకలం యాదాద్రి భువనగిరి**



భువనగిరిలో కాంగ్రెస్ నాయకుల భారీ ధర్నా ?కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, సీఈసీ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణిల ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ?సర్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని, ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను అరెస్ట్ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదేనని, ఈ ప్రక్రియను నిలిపివేసి పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించాలని స్పష్టం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యాసంగిలో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

**చిట్యాల : అక్టోబర్ 06 , (అక్షర కలం)**




ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రానున్న యాసంగి సీజన్‌లో రైతులు అధిక నీటి అవసరం ఉన్న వరి సాగుకు దూరంగా ఉండి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని చిట్యాల మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు సూచించారు. ఈ మేరకు మండలంలోని విత్తన డీలర్లు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీఓ) ప్రతినిధులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం మరింత బలపడితే భూగర్భ జలమట్టాలు పడిపోయి బోర్లలో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. విద్యుత్ ఉత్పత్తిపై కూడా ప్రభావం పడే అవకాశం ఉన్నందున వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడే పరిస్థితులు ఉండవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు జొన్న, పెసర, మినుము, నువ్వులు, స్వల్పకాలిక కూరగాయలు తదితర తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని కోరారు. విత్తన డీలర్లు ఈ యాసంగి సీజన్‌లో రైతులకు దొడ్డు రకాల వరి విత్తనాలను విక్రయించకుండా సహకరించాలని సూచించారు. వరి సాగుకు సరిపడా నీటి వసతి ఉన్న రైతులు సైతం అధిక కాలం పట్టే దొడ్డు రకాల కంటే స్వల్పకాలంలో దిగుబడి వచ్చే సన్న రకాలనే పరిమిత విస్తీర్ణంలో సాగు చేయాలని సూచించారు. వరి విత్తనాల్లో కే ఎన్ ఎం-1638, తెలంగాణ సోనా వంటి సన్న రకాలను మాత్రమే రైతులకు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ప్రతి రైతు వీలైనంత వరకు వరి సాగును తగ్గించి తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని గిరిబాబు కోరారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు తమ సభ్య రైతులను ఆరుతడి పంటల సాగుకు ప్రోత్సహించి, ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలను సింగిల్ విండో కార్యాలయాలతో పాటు ప్రైవేట్ విత్తన డీలర్ల వద్ద రైతులకు అందుబాటులో ఉంచుతామని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, నేరడ, వెంబావి ఎఫ్‌పీఓల డైరెక్టర్ అవిశెట్టి శంకరయ్య, సీఈవోలు నాగరాజు, హరికృష్ణ, ఏటీఎంఏ సభ్యుడు లింగారెడ్డి, వేరుపల్లి ఎఫ్‌పీఓ ప్రతినిధి రమేష్‌తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రైవేట్ విత్తన డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సగర సంఘం లో మండల మహిళలు

**వీణవంక అక్టోబర్ 6 ( అక్షర కలం ):**



తెలంగాణ రాష్ట్ర సగర సంఘం రాష్ట్ర మహిళా కార్యవర్గంలో జిల్లావాసులకు చోటు లభించింది. రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా వీణవంక మండలంలోని కొత్తపల్లికి చెందిన బొడిపెల్లి లావణ్యకోటేష్, కార్యవర్గ సభ్యురాలిగా శ్రీరాములపేట గ్రామానికి చెందిన కుర్మిండ్ల జ్యోతి మల్లయ్య సగరలకు చోటు లభించింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా లావణ్య, జ్యోతి మాట్లాడుతూ... సగర సంఘం అభివృద్ధికి తాము కృషి చేస్తామని తెలిపారు. తమకు బాధ్యతను అప్పగించిందుకు రాష్ట్ర, జిల్లా కమిటీ, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దబుద్దుల సతీష్ సగర, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, నాయకులు బొడిపెల్లి కోటేష్ సగర, బొడిపెల్లి విష్ణు సగర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ ట్రాక్టర్ బోల్తా..ముగ్గురికి తీవ్ర గాయాలు

**అక్షర కలం, అందోలు**

అందోలు నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామ శివారులో సర్వీస్ రోడ్డుపై ఘోర ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ట్రాక్టర్ గుంతలో బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈఎస్ఐ అమృత్ వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. టేక్మాల్ కు చెందిన కిరణ్ తన తోటి కూలీలు మాల మొగులయ్య, మాల లక్ష్మి, మాల నాగమణిలతో కలిసి ట్రాక్టర్ లో ఇటుక లోడ్ తో టేక్మాల్ తండా నుంచి శంకరంపేట వైపు వెళ్తున్నారు. చిల్వర్ గ్రామ శివారులోకి రాగానే వెనక నుండి అతి వేగంగా వస్తున్న నారాయణఖేడ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అజాగ్రత్త నడుపుతూ ఓవర్ టేక్ చేసే క్రమంలో ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టాడు. దీంతో ట్రాక్టర్ అదుపుతప్పి సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపుతున్న మాల మొగులయ్య ఎడమ కాలుకు, నాగమణికి ఎడమ చేతికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. కిరణ్, లక్ష్మిలకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదుతో అల్లాదుర్గం ఏఎస్సై అమృత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# కరెంట్ షాక్ లేదు... నీటి కొరత రానివ్వం !

## డిమాండ్ '20 వేలు' దాటినా నిరంతర కాంతులు

### విద్యుత్, నీరు, విద్యపై డిప్యూటీ సీఎం భట్టి కీలక ప్రకటనలు

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడంతో పాటు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ ప్రజలకు ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. గతంలో ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా.. ప్రస్తుతం దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని చెప్పారు. దీంతో మొత్తంగా 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాయని వెల్లడించారు. పులిచింతల జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకించారు. అనంతరం మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రాజెక్టుల యంత్రాలు, యూనిట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసే స్థితిలోనే ఉన్నాయని చెప్పారు. అవసరమైన స్థాయిలో నీటి లభ్యత లేకపోవడం వల్లే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గిందన్నారు. వర్షాభావ పరిస్థితులు, ఎండల తీవ్రత పెరగడం ఇందుకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్





డిమాండ్ భారీగా పెరిగినప్పటికీ గృహ వినియోగదారులకు 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను థర్మల్ పవర్ ద్వారా అధిగమిస్తున్నామని తెలిపారు. ప్రజలు విద్యుత్ సరఫరాపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనకంటే పెద్దదైన కర్ణాటకలో పీక్ విద్యుత్ డిమాండ్ సుమారు 20 వేల మెగావాట్లు ఉండగా.. తెలంగాణలోనూ ప్రస్తుతం అదే స్థాయికి చేరిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పీక్ డిమాండ్ సుమారు 12 వేల మెగావాట్లుగా ఉందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగినప్పటికీ ప్రజలకు నిరంతర సరఫరా అందిస్తున్నామని చెప్పారు.

#### నీటి వినియోగంలో జాగ్రత్త అవసరం...

?రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తెలిపారు. తదుపరి వర్షాకాలం వరకు అందుబాటులో ఉన్న నీటిని మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలకు జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. తాగునీటిని భవిష్యత్ కోసం నిల్వ చేసుకోవడం సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.

#### -27 లక్షల మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్...

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే టిఫిన్ అందించే పథకానికి సంబంధించిన సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 105 నియోజకవర్గాల్లో ఒక్కో పాఠశాలకు రూ.200 కోట్ల చొప్పున కేటాయించి అత్యాధునిక సదుపాయాలతో పాఠశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఒకే ప్రాంగణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన సుమారు 2,600 మంది విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించేలా వీటిని అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దుతున్నామని వివరించారు.

# ఘనంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు



అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు కేక్ కట్ చేసి అనంతరం స్థానిక ఏరియా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల వద్ద యాదవ నాయకులు కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గొర్ల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా గొర్ల కాపరుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోశాధికారి కొత్తపల్లి ఆనంద్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ కర్రే వెంకన్న జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల సతీష్ యాదవ్ అడ్డ గూడూరు మండల అధ్యక్షులు శీల మధు యాదవ్ బొల్లమోని ముని భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలే లక్ష్యం -- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



అక్షరకలం యాదాద్రిభువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రావి భద్రారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రజాపాలనలో భాగంగా నియోజకవర్గంలో 13 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, వీటి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారులకు సులభంగా అందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దత్తాయిపల్లిలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్



అక్షరకలం యాదాద్రి భువనగిరి

?యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మార్నింగ్ వాక్ చేపట్టారు. గ్రామంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాల అమలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, మౌలిక వసతులపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చూడాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలి

-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

అక్షరకలం దేవరకొండ

ప్రతి ఒక్కరూ ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం కొండమల్లెపల్లి మండలం జానిగాని తండాలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో,



ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుని, భక్తి భావంతో జీవించాలని సూచించారు. ఆధ్యాత్మికత మనిషిలో ప్రశాంతత, సానుకూల ఆలోచనలు పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో 'యంగ్ ఇండియా' పాఠశాలలు

## -- జప్తి వీరప్పగూడెంలో కలెక్టర్ భూ పరిశీలన

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ పాఠశాలల్లో 2,500 మంది విద్యార్థులకు ఒకే ప్రాంగణంలో నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికై మంగళవారం



ఆయన మిర్యాలగూడ మండలం, జప్తి వీరప్పగూడెం గ్రామంలోని సర్వే నంబర్ 214లో సుమారు 20 నుంచి 25 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి అనువుగా ఉన్న స్థల వివరాలు, సంబంధించిన లే అవుట్లు, భూ రికార్డుల వివరాలన్నింటినీ సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. స్థలానికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కాగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2500 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా తరగతి గదులు, డార్మెటరీలు, కిచెన్, డైనింగ్, ల్యాబ్లు, లైబ్రరీ, ఆట స్థలాలు, ఇలా అన్ని సౌకర్యాలను కల్పించి కార్పొరేట్ తరహాలో వీటిని తీర్చిదిద్దనున్నారు. మైనింగ్ ఏడి రవికుమార్ ,ఆర్ ఐ రామకృష్ణ, ఆర్ ఐ కృష్ణయ్య, డిప్యూటీ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి, సర్వేయర్లు శ్రీనివాస్, సైదులు, నరసింహ, కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలి

## -- వేములపల్లి పీహెచ్సి ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వేములపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపీ వివరాలు, రోగుల రిజిస్ట్రేషన్, డెంగ్యూ, పాము కాటు కేసులు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, డ్రగ్స్ రిజిస్టర్ తదితరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో ఎదురవుతున్న సమస్యలు, నమోదవుతున్న కేసుల వివరాలను వైద్యాధికారినితో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జలుబు, దగ్గు తదితర సీజనల్ వ్యాధుల కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు. ఆశా కార్యకర్తలతో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిస్థితిని



ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, ప్రతి ఆశా కార్యకర్త డైరీ లో ప్రజల ఆరోగ్య సమస్యలు, గర్భిణులు, ముఖ్యమైన వివరాలను నమోదు చేసుకోవాలని, గర్భిణులను అవసరమైన సమయంలో ఏరియా ఆసుపత్రికి తరలించేలా ముందస్తుగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి అవకాశం లేకుండా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణకు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యాధికారిని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకు వినియోగించేలా ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. అదేవిధంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రజలకు, అర్హులైన బాలికలకు అవగాహన కల్పించి వ్యాక్సిన్ వేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పీహెచ్‌సీలోని అన్ని రిజిస్టర్లను, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు గుర్తిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తహసిల్దార్ హేమలత, ఇంచార్జ్ ఎంపీడీవో జ్యోతి, హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి. సుచరిత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్. ప్రవీణ్, సూపర్వైజర్ శాంతమ్మ, రికార్డ్ అసిస్టెంట్ బి. సోములు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

## దళిత మహిళపై దాడి దారుణం

--ఎస్సీ సంక్షేమ సంఘం ఆగ్రహం

--బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామంలో గ్రామసభ సందర్భంగా వీవోఏగా విధులు నిర్వహిస్తున్న దళిత మహిళ గనిపల్లి మాధవిపై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన గ్రామసభలో ఒక దళిత మహిళా ఉద్యోగిని లక్ష్యంగా చేసుకుని దాడికి పాల్పడడాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సంక్షేమ సంఘం (ఉద్యోగులు) నల్గొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘాతుకంపై సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల మల్లేశం, జనరల్ సెక్రటరీ జి. జైపాల్ శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ తమ తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదికపై, విధి నిర్వహణలో ఉన్న మహిళను కులం పేరుతో అవమానిస్తూ, అసభ్య పదజాలంతో దూషించి భౌతిక దాడికి దిగడం అత్యంత ఆందోళనకరమైన విషయమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలు గనిపల్లి మాధవిపై దాడికి పాల్పడిన నిందితులపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు సంబంధిత కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయాలి. ఈ ఘటనపై చట్టబద్ధమైన సమగ్ర విచారణ జరిపి, అక్రమార్కులను, దాడికి తెగబడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి. బాధ్యులను చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించడం ద్వారా భవిష్యత్తులో ఏ మహిళా ఉద్యోగికి కూడా ఇలాంటి పరిస్థితి ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ?పబ్లిక్ వేదికలపై మహిళా ఉద్యోగుల రక్షణకు ముప్పు వాటిల్లితే ఊరుకునేది లేదని, బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాడతామని సంఘ నాయకులు హెచ్చరించారు.

# ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06:**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈవిఎం గోదామును ఎన్నికల విభాగం అధికారులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాహకులు స్మార్ట్ అసెస్మెంట్ పోర్టల్ పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు




**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 06:**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు స్మార్ట్ అసెస్మెంట్ పోర్టల్ (పిసిఎస్ఎపి) పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్, ఆసిఫాబాద్ జిల్లా పౌర సరఫరాల అధికారి వాజిద్, ఆసిఫాబాద్ పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజిత, జిల్లా సహకార అధికారి కరుణాకర్, ఎఫ్ సిఐ. అధికారి సుఖీష్, సంబంధిత అధికారులతో కలిసి యాప్ వినియోగం, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఎఫ్ సిఐ అధికారులతో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, నిర్ణీత మద్దతు ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను కొంత ఎత్తైన, చదును ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, గోనె సంచులను భద్రపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, మరుగుదొడ్లు, విద్యుత్, టేబుళ్లు, కుర్చీలు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు తదితర సౌకర్యాలను తప్పనిసరిగా కల్పించాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో 2 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 30 టార్పాలిన్లు, 1 ప్యాడీ క్లీనర్ అందుబాటులో ఉంచాలని, ప్యాడీ క్లీనర్ అందుబాటులో లేని చోట ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరుస క్రమంలో ధాన్యం కొనుగోలు చేయాలని, రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చినప్పుడు తేమ శాతం 17 శాతానికి మించి ఉంటే, ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం తగ్గిన తర్వాత తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ధాన్యం విక్రయానికి వచ్చే రైతుల నుంచి ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్ నకలు ప్రతులను తీసుకోవాలని, ప్రభుత్వం ప్రకటించిన 7 రకాల ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసే ముందు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పిసిఎస్ఎపి యాప్‌లోని 16 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ట్యాబ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ధాన్యానికి సంబంధించిన ఖచ్చితమైన ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో విజయవంతంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ

**అక్టోబర్ నెలంతా విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో ప్రచారం**

**జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్**



**మహబూబ్‌నగర్, అక్టోబరు 6. అక్షర కలం:**

సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల ముప్పు కూడా పెరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే మోసాలను అడ్డుకోవచ్చని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ అన్నారు. అక్టోబరు 7న నిర్వహించనున్న సైబర్ జాగృక్త దివస్‌ను పురస్కరించుకుని అక్టోబరు నెలంతా జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ సైబర్ భద్రతా విభాగం డైరెక్టర్ శిఖా గోయల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తన చాంబర్‌లో సైబర్ జాగృక్త దివస్‌కు సంబంధించిన పోస్టర్లను ఎస్పీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద అనుసంధానాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. అక్టోబరు నెలలో పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించి, 'సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే మనకు రక్షణ' అనే సందేశాన్ని ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నాగార్జునగౌడ్, సైబర్ నేరాల విభాగం ఎస్ఐ శ్రావణ్‌కుమార్, వన్‌టౌన్ ఎస్ఐ వసంత పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడాలి

**పీసీసీ కార్యదర్శి,మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**

**అక్షర కలంసిద్దిపేట అక్టోబర్06:**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహార శైలిపై పీసీసీ కార్యదర్శి, నంగునూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా నిర్ణయాలు ఉండాలని, ఓటర్ల హక్కులకు సంబంధించిన అంశాల్లో పూర్తి పారదర్శకత, నిష్పక్షపాతత్వం పాటించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ా×=) ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాల మార్పులు, తొలగింపులు మరియు ఎన్నికల సంఘం నిర్ణయాల విధానంపై ప్రతిపక్షాలు ప్రశ్నలు లేవనెత్తుతున్న నేపథ్యంలో యాదగిరి ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా ఉండాలని ఆయన అన్నారు.

ఓటర్ల హక్కులను కాపాడాలి

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరు కూడా సరైన ప్రక్రియ లేకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదని ఆయన అన్నారు. స్ ఐ ర్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపు లేదా మార్పులకు సంబంధించి అభ్యంతరాలు ఉన్నట్లయితే, సంబంధిత ఓటర్లకు తగిన సమాచారం అందించి, తమ అభ్యంతరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, పౌరులకు అందుబాటులో ఉండే సమాచారాన్ని మరింత విస్తృతం చేయాలని కోరారు.

నిర్ణయాలపై స్పష్టత ఇవ్వాలి

ఎన్నికల సంఘంలో కీలక నిర్ణయాలు తీసుకునే విధానంపై ఇటీవల జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోందని యాదగిరి పేర్కొన్నారు. ముగ్గురు సభ్యుల ఎన్నికల సంఘంలో నిర్ణయాలపై అంతర్గత అభ్యంతరాలు వ్యక్తమైనట్లు మీడియా



కథనాలు వెలువడిన నేపథ్యంలో, సంస్థ నిర్ణయ ప్రక్రియపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు రాజ్యాంగబద్ధమైన విధానాలకు అనుగుణంగా, అందరికీ సమానంగా వర్తించే విధంగా ఉండాలని యాదగిరి కోరారు. ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఎలాంటి అనుమానాలు తలెత్తకుండా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో పాటు మొత్తం ఎన్నికల యంత్రాంగంపై ఉందన్నారు.

రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా వ్యవహరించాలి.

ఎన్నికల సంఘం అధికారికంగా స్వతంత్ర సంస్థగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని యాదగిరి అన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా కాకుండా రాజ్యాంగం, ఎన్నికల చట్టాలు, ఓటర్ల హక్కులను ప్రాతిపదికగా చేసుకుని నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. జ్ఞానేష్ కుమార్ వ్యవహార శైలిపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలకు ఎన్నికల సంఘం సమగ్ర వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల్లో నెలకొనే అనుమానాలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా ఎన్నికల వ్యవస్థపై విశ్వాసాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలుజ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని,స్ ఐ ర్ ప్రక్రియలో తొలగించినట్లు పేర్కొంటున్న ఓట్లను పునరుద్ధరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు, అభ్యంతరాలపై ఎన్నికల సంఘం సమగ్రంగా స్పందించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను తెలియజేయాలని దేవులపల్లి యాదగిరికోరారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసమే ముఖ్యంఎన్నికలు స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగాజరుగుతున్నా యనే విశ్వాసం ప్రతి పౌరుడిలో ఉండాలి. ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఒక్క వ్యక్తి పేరు కూడా అన్యాయంగా తొలగిపోకుండా చూడాలి. ఎన్నికల సంఘం తన నిర్ణయాల్లో పారదర్శకతను పాటించి ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలి" అని దేవులపల్లి యాదగిరి కోరారు. ఎన్నికల సంఘంపై వస్తున్న విమర్శలు,స్ ఐ ర్ పై రాజకీయ పార్టీల అభ్యంతరాల నేపథ్యంలో ప్రజలకు పూర్తి సమాచారం అందించడం, నిర్ణయాల ప్రక్రియపై స్పష్టత ఇవ్వడం, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు భద్రత కల్పించడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అచ్చిన సత్తయ్య, మాజీ సర్పంచ్ చేర్యాల బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ పాలేపు నర్సింలు గౌడ్, భాస్వరాజ్ రాములు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మ్యాక రజినీకాంత్, ఐలేని యాదగిరి గౌడ్,తిరుపతి, ఏజాజ్ ఉద్దీన్,పాల్గొన్నారు.

# జలలింగేశ్వర స్వామి ఆలయానికి విరాళం ;




**నారాయణపేట, అక్టోబర్,06, అక్షర కలం;**

మరికల్ మండల కేంద్రంలోని జలలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు దాతలు విరాళాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా కీర్తిశేషులు పెంట మీది నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, ఒకటో వార్డు సభ్యుడు పెంట మీది రఘు, రాజేశ్వరి దంపతులు రూ.11,011 విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. విరాళం అందించిన పెంట మీద రఘు, రాజేశ్వరి దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారంతో ఆలయ పరిసరాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన సాధ్యమవుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణుల సన్నద్ధం

**గ్రామాల వారీగా ఓటర్ల గుర్తింపు..**

**అర్హులందరికీ ఓటు నమోదు చేయించాలి**

**గండీడ్, అక్టోబరు 6. అక్షర కలం:**

ఉమ్మడి గండీడ్ మండలాల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి సూచనల మేరకు ఉమ్మడి మండలాల అధ్యక్షులు పెంట్యా నాయక్, దిడ్డికాడి గోపాల్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వారీగా ఇన్‌చార్జీలను నియమించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారితో పాటు, ప్రస్తుతం అర్హత పొందిన కొత్త ఓటర్లను గుర్తించి ఓటు నమోదు చేయించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును



ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో నమోదు చేసుకునేలా గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులు సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి అర్హుడు మిగిలిపోకుండా గ్రామాల వారీగా పూర్తి స్థాయిలో వివరాలు సేకరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్‌రాంరెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, బెస్త రాజు, నరసప్ప, సార్ రాంచంద్రారెడ్డి, సర్పంచులు సుజాత, లక్ష్మి, జిన్నారం గోపాల్, మహేష్‌రెడ్డి, అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, బి.వెంకట్, రాములు, ఖాదర్, వెన్నచేడ్ వెంకట్‌రాములు, కృష్ణగౌడ్, కిష్టయ్య, చెవులచంద్రయ్య, వెంకటయ్య, మాజీ సర్పంచులు కోటకొండ గోపాల్, హన్మంతు, కిరణ్‌రెడ్డి, సురేష్, నీలేష్, రవి, కిష్టారెడ్డి, ఉప సర్పంచుల పాల్గొన్నారు.

# మహిళా సమైక్య సభ్యులకు "అందరికీ విద్య" కార్యక్రమ

**నారాయణపేట, అక్టోబర్,06, అక్షర కలం;**

మరికల్: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ మరియు మహిళా సమైక్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో "అందరికీ విద్య" పేరుతో ప్రత్యేక కార్యక్రమం హైదరాబాద్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో కళాజాత బృందం అందించిన సాంస్కృతిక ప్రదర్శన హాజరైన వారందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో శ్రీ రామకోటి, ఎంపీడీవో పృథ్వీరాజ్, ఏపీఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ క్రాంతిరెడ్డి, ఎడ్యుకేటెడ్ ప్రతినిధి శ్రీ ప్రణవ్, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఎం. శివయ్య, నారాయణపేట జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, విద్యాసాగర్, వెంకటసాయి స్కూల్ ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, ప్రథమ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు విద్యావంతులు కావడం ద్వారా ఆత్మవిశ్వాసంతో ముందుకు రావాలని, చదువు మధ్యలో ఆగిపోయినవారు తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకోవాలని




వక్తలు సూచించారు. మహిళా సమైక్య సభ్యులకు విద్యా అవకాశాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా సమైక్య సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955